# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 382 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.30.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875



## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటాం మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29**

ప్రభుత్వం పారదర్శకంగా విచారణ జరిపిస్తుంటే మేము ఏదో తప్పు చేసినట్లు మాట్లాడుతున్నారు దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లలోనే నిరుపయోగంగా మారడం కూడా ఒక రికార్డే కాళేశ్వరం కూలడానికి కారణమైన వారిపైకమిషన్ నివేదిక ప్రకారంచర్యలు తీసుకుంటాం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

## నేను అంత మంచిదాన్ని కాదు! నాతో పెట్టుకోవద్దు: ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు రాసిన లేఖ.. తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది. లేఖ బయటకు రావడంతో.. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు న్నాయనే వాదన తెర మీదకు వచ్చింది. ఇదిలా ఉండగా.. లేఖ వివాదంపై తాజాగా చేసిన చిట్‌చాట్ లో కవిత స్పందిస్తూ.. మ రింత సంచలన వ్యాఖ్యలు చేశారు.

తాను లేఖ రాసింది తన తండ్రికే అని.. అది కూడా పార్టీ బలోపేతం కోసమే అని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరో వంద లేఖలు రాస్తానని కవిత స్పష్టం చేశారు. ఈ సంద ర్భంగా ఆమె చేసిన వ్యాఖ్య లు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. 'చంద్ర బాబు బాబు తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించ లేదు అని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్నారు. బనకచర్ల ప్రాజెక్టు.. బాబు, రేవంత్‌తో భేటీ తర్వాతనే తెర మీదకు వచ్చింది. ఈ అంశంలో ప్రభుత్వంపై ఒత్త డి తేవాలి.. నీటిపారుదల శాఖపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తాం' అని చెప్పుకొచ్చారు.

బీఆర్ఎస్ పార్టీలో తనకు నీతులు చెబుతున్న వారు.. కేసీఆర్‌కి కాళేశ్వరం నోటీస్‌లు ఇస్తే పార్టీ పరంగా ఎలాంటి నిరసన కార్యక్రమాలు చేయలేదు ఎందుకు అని ప్రశ్నించారు. తన మీద పడి విమర్శలు చేసి..పెయిడ్ వార్తలు రాయిస్తే ఏం వస్తుందని ఆమె అసహనం వ్యక్తం చేశారు.

ఓ ప్రతిక తనపై తప్పుడు వార్తలు రాస్తుందని.. తన మీద కుట్రతోనే ఇలాంటి పనులు చేస్తున్నారని ఆమె మండి పడ్డారు. బీఆర్ఎస్ పార్టీలోని ఎంపీల్లో కొందరు కోవర్టులున్నారని.. వారే తనను ఓడగొట్టారంటూ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఎమ్మెల్యేలు నా గెలుపు కోసం పని చేయలేదు.. అందుకే అదే జిల్లాలో ప్రోటోకాల్ ఉండాలనే.. కేసీఆర్ నాకు ఎమ్మెల్సీ ఇచ్చారు. నేను ఎప్పుడూ పదవులు అడగలేదు. ఒక్క కేసీఆర్ తప్ప ఇప్పుడు నన్ను విమర్శిస్తున్నవారు ఏం చేశారో చెప్పాలి. నేను మంచిదాన్ని కాదు.. నాతో పెట్టుకోవద్దు. నన్ను అరెస్ట్ చేసే సమయంలోనే కేసీఆర్ వద్దకు వెళ్ళి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తా అని అడిగాను.


అప్పుడాయన నాపై కుట్రతో నిన్ను అరెస్ట్ చేస్తున్నారని చెప్పారు. పార్టీ చేయలేని పనులు జాగృతి తరుపున నేను చేస్తున్నాను. కేవలం ట్వీట్‌లు పెడితే సరిపో తుందా,? అని ప్రశ్నించారు.

నాకు నీతులు చెప్పేవాళ్ళు కొందరు బీజేపీతో, కొందరు కాంగ్రెస్‌తో ఉన్నారు. పార్టీ బలోపేతం కోసం వారు ఏం చేస్తున్నారు. సభ సక్సెస్ చేసింది కేసీఆర్. మా నాన్న కు లేఖ రాశాను.. పార్టీ కోసమే రాశాను.. వంద లేఖలు రాస్తా.. బీజేపీని కట్టడి చేయకుండా బీఆర్ఎస్‌ని.. కాషాయ పార్టీలో విలీనం చేసే ప్రయత్నం చేస్తున్నారు.

నేను జైల్లో ఉన్న సమయం లోనే ఈ ప్రతిపాదనను నా దగ్గరకు తెచ్చారు. నేను వద్దన్నాను' అని చెప్పు కొచ్చారు.నేను రాసిన లేఖను బయట పెట్టిన వారు ఎవరు.. నా పై వార్తలు రాపిస్తున్న దూతలు ఎవరు.. నాకు సూటిగా మాట్లాడే అలవాటుంది,

వెన్ను పోటు రాజకీయాలు చేయను. లేఖ లీక్ పై పార్టీ సమాధానం చెప్పాలి.. కాంగ్రెస్ పార్టీ తో నేను టచ్‌లో ఉ న్నానని అబద్ధపు రాతలు రాస్తున్నారు.. దేశంలో, రాష్ట్రంలో అది మునిగిపోయే పడవ. అలాంటి పార్టీలోకి నేను ఎందుకు వెళ్తాను' అని కవిత ప్రశ్నించారు.


## చంద్రబాబు అనుభవం రాష్ట్రాభివృద్ధికి మార్గదర్శకం పవన్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 29**

ఏ.పి.టిడిపి జాతీయాధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన చంద్రబాబుకు డి.వై. సీ.ఎం పవన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్.టి.ఆర్ సంకల్పంతో ఆవిర్భవించిన టిడిపి. సి.బి ఎన్. ప్రగతిశీల నాయకత్వంలో అంచెలంచెలుగా ఎదుగుతోందన్నారు. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ ను సైబరాబాద్ మార్చి, ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని కొనియాడారు. ఆయన అపార అనుభవం, దూరదృష్టి కలిగిన నాయకత్వం ఏ పి సర్వతోముఖాభివృద్ధికి మార్గదర్శకమని పవన్ ట్వీట్ చేశారు.

## సివిల్స్ ర్యాంకర్ ను అభినందించిన సజ్జనార్



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్: సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 11వ ర్యాంకు సాధించిన వరంగల్‌కు చెందిన ఇట్టబోయిన సాయి శివానిని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ ఘనంగా సత్కరించారు. గురువారం హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. సాయి శివాని తన తల్లిదండ్రులు రాజు,రజితతో కలిసి సజ్జనార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీసీ సజ్జనార్ మాట్లాడుతూ, సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన సాయి శివాని చిన్న వయసు లోనే సివిల్స్‌లో గొప్ప ర్యాంకు సాధించి ఎంతో మంది యువ తకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. నేటి డిజిటల్ యుగం లో చాలా మంది యువత స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియాతో సమయం వృధా చేసుకుంటుంటే, సాయి శివాని స్మార్ట్ ఫోన్ ముట్టుకోకుండా, సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంఅభినందనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులోవిధి నిర్వహణలోకూడాఇదేఅంకితభావంతో పనిచేసి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

## వెన్నుపోటు రాజకీయాలు రావంటూ కవిత సంచలన వ్యాఖ్యలు

ఉద్యమాలు చేయకుండా.. ట్వీట్టర్‌లో మెసేజ్‌లు పెడితే సరిపోతాయా?

కేటీఆర్ ను ఉద్దేశించి కవిత అంతర్లీనంగా విమర్శలు




**హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 29**

మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి? అయినా నీకు నొప్పి ఏందిరాబయ్? అంటూ ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదన్నారు. గురువారం కవిత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు.. తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు. దమ్ముంటే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీపై మీ ప్రతాపం చూపించాలంటూ ఈ సందర్భంగా పార్టీ నేతలకు ఆమె సవాల్ విసిరారు. తాను అసలే మంచి దాన్ని కాదని.. తాను నోరు విప్పితే తట్టుకోలేరంటూ బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయకుండా.. ట్వీట్టర్‌లో మెసేజ్‌లు పెడితే సరిపోతాయా? అంటూ ఆమె ప్రశ్నించారు..


కాకతీయుల పరాక్రమానికి గుర్తు మన శివాంజనేయ, వీరభద్ర, చెన్నకేశవ స్వామి ఆలయము.

- కాకతీయుల భక్తికి తార్కాణంగా మన స్వయంభులింగ ఆలయం.
- హిందూ ధర్మాన్ని పరిరక్షించిన కాకతీయుల శ్రద్ధకు నిదర్శనం మన చెన్నకేశవ స్వామి ఆలయం.
- శతాబ్దాల చరిత్ర కలిగిన ఆంజనేయ స్వామి త్రిశక్తి పీఠం అమ్మవారి ఆలయం.
- ఈ ఆలయాలు శిథిలావస్థకు చేరడంతో ఇప్పుడు గ్రామస్థుల ఐక్యత, ఆర్థిక సహకారముతో పునర్నిర్మితమైనది.
- కాకతీయుల శిల్పకళా అభిరుచికి ఏ మాత్రం తీసిపోకుండ నిర్మించిన మన శివాంజనేయ, చెన్నకేశవ, వీరభద్ర, సీతారామ స్వామి ఆలయాలు పూర్వ వైభవం ఉండేలా ప్రతిష్ఠాచార్యులు, వేదపండితుల ఆధ్వర్యములో నేడు పునః ప్రతిష్ఠ జరుగనున్నది.

గ్రామస్థులంతా కుటుంబ, బంధుమిత్ర సపరివార సమేతముగా ప్రతిష్ఠా కార్యక్రమములో పాల్గొని శివ, రామాంజనేయ, వీరభద్ర, చెన్నకేశవ స్వామి అనుగ్రహాన్ని పొందాలని కోరుతున్నాము.

శివరామ క్షేత్రానికి రండి...
వీక్షించండి, తరించండి,
దేవుని కృపకు పాత్రులుకండి.

ఇట్లు
ఆలయ కమిటీ సభ్యులు
సెల్ : 8008200850

ప్రొ॥ కంచ చంద్రమౌళి - 9849497131 కంచ మారుతికుమార్ - 9640482131

మారుతి జ్యూలర్స్

వెండి, బంగారు నగల వ్యాపారం

లక్ష్మీనారాయణ కాంప్లెక్స్, మేయిన్‌రోడ్, వరంగల్.

మావద్ద : వెండి, బంగారు నగల ఆర్డరుపై 91.6 కె.డి.యం.తో గ్యారంటీగా తయారుచేసి ఇవ్వబడును.

Ashwini Printers, Wgl. 9849352428.

శ్రీరస్తు ! శుభమస్తు !! అవిఘ్నమస్తు !!!

శివరామ క్షేత్రం


ఆంజనేయ, భద్రకాళిసమేత వీరభద్రస్వామి, చెన్నకేశవ, గణపతి, సుబ్రహ్మణ్య, నవగ్రహ దేవాలయం

గ్రా॥ బొడ్డుచింతలపల్లి, మం॥ గీసుగొండ, జి॥ వరంగల్.

శ్లో॥ వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే । జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ॥

ఈశ్వర, సీతారామ, చెన్నకేశవస్వామి, ఆంజనేయ, వీరభద్రస్వామి వారి ఆలయ పున ః ప్రతిష్ఠ

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వానము



స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర జ్యేష్ఠ మాస శు॥ త్రయోదశి
అనగా తేది : 06-06-2025 నుండి 08-06-2025 వరకు
త్రయాహ్నిక దీక్షతో ఆగమశాస్త్ర ప్రకారము శ్రీ పార్వతిసమేత రామలింగేశ్వరస్వామి, శ్రీసీతసమేత రామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, భద్రకాళిసమేత శ్రీ వీరభద్రస్వామి, చెన్నకేశవస్వామి,నవగ్రహాలు, శిఖర, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవములు జరుగును.

కావున యావన్మంది భక్తులు విచ్చేసి పై కార్యక్రమములలో పాల్గొని శ్రీస్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించి తరించ ప్రార్థన.

తేది : 08-06-2025 ఆదివారం ఉ॥ 7-42 ని॥లకు
స్వాతి నక్షత్రయుక్త మిథునలగ్నమందు

ప్రతిష్ఠా మహోత్సవము
అత్యంత వైభవముగా జరుపబడును.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్యేల బృందం



నివాస్ న్యూస్ ప్రతినిధి ఉమ్మడి మహబూబ్ నగర్జిల్లా కు ఐఐఐటి ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యేల కృతజ్ఞతలు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు ట్రిబుల్ ఐటీ కళాశాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో నేడు జూబ్లీహిల్స్ ముఖ్యమంత్రి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి జడ్చర్ల శాసన సభ్యులు జానం పల్లి అనిరుద్ రెడ్డి మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి దేవరకద్ర శాసన సభ్యులు జి .మధుసూదన్ రెడ్డి నారాయణపేట శాసన సభ్యురాలు శ్రీమతి చిట్టెం పర్ణిక రెడ్డి షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ ,వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## కవిత కోసమే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఆలస్యం ?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29**

తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య మలుపులు చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గ విస్తరణ ఎందుకు చేయడం లేదన్నది చాలా మందికి సస్పెన్స్ గా ఉంది. బలమైన కారణాలు ఉన్నాయని అవేంటో తెలిస్తే అందరూ ఆశ్చర్యపోతారన్నట్లుగా తాజా పరిణామాలు జరుగుతున్నాయి. కేబినెట్లోకి కొత్తగా కవిత పేరు వినిపిస్తోంది. ఆరుగురు ఎమ్మెల్యేలతో కలిసి కవిత కాంగ్రెస్ లో చేరబోతున్నారని ఆమెకు మంత్రి పదవి ఇస్తారన్న ప్రచారం ఊపందుకుంది. ఆరుగురు ఎమ్మెల్యేలతో వెళ్తే మంత్రి పదవి కవిత కాంగ్రెస్ హైకమాండ్ ముందు ప్రతిపాదనలు పెట్టిందన్న ప్రచారం జరిగింది. ఆంధ్రజ్యోతి ఈ మేరకు ఓ కథనం రాసింది. దాన్ని కవిత ఖండించలేదు. కనీసం తన వివరణ అడగలేదని కోపగించుకున్నారు. జర్నలిజం కాదు..శాడిజమన్నారు. అంతా చెప్పారు కానీ ఆ స్టోరీలో నిజం లేదని మాత్రం అనలేదు. దాంతో ఆంధ్రజ్యోతి మరింత సమాచారం పచ్చింది. కవిత ఆరుగురు ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ లో చేరే ప్రతిపాదన పెట్టారు. దానికి మంత్రి పదవి ఆఫర్ తీసుకున్నారు. అన్ని వైపుల నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని ఆ కథనం సారాంశం.

బీఆర్ఎస్ లో ఎప్పటికీ మంత్రి చాన్స్ రాదు!

భారత రాష్ట్ర సమితిలో అసలు ప్రాధాన్యత లేదని కవిత భావిస్తున్నారు. నిజానికి ఆమెను రాజకీయాల నుంచి వైదొలగాలని ఒత్తిడి చేస్తున్నారు. అది సాధ్యమయ్యే పని కాదు. అందుకే తన దారి తాను చూసుకోవాలనుకుంటున్నారు. నేరుగా ముఖ్యమంత్రి కావడం కష్టం కాబట్టి మంత్రి పదవి ఆశలు పెట్టుకుని ఉండవచ్చు. ఎందుకంటే భారత రాష్ట్ర సమితిలో కూడా ఎప్పటికీ మంత్రి చాన్స్ రాదు. కేటీఆర్ సీఎం అయితే.. హరీష్ కు చాన్స్ వస్తుంది. కుటుంబసభ్యులకు మరో పోవా అని పక్కన పెడతారు. కేటీఆర్ మరో పవర్ సెంటర్ కు చాన్స్ ఇవ్వరు. ఎలా చూసినా బీఆర్ఎస్ లో ఆమె ప్రాధాన్యం చివరిలోనే ఉంటుంది.

కవితను చేర్చుకుని కాంగ్రెస్ ప్రతీకారం తీర్చుకుంటుందా ?

కాంగ్రెస్ పార్టీలో చేరడం అంటే.. కాస్త భిన్నంగా ఉంటుంది. నిజానికి బీఆర్ఎస్ ను.. కాంగ్రెస్ లో విలీనం చేయాల్సి ఉంది. కానీ కేసీఆర్ మోసం చేశారన్న ఆగ్రహం కాంగ్రెస్ హైకమాండ్ లో ఉంది. ఇప్పుడు కవితను చేర్చుకోవడం ద్వారా.. కేసీఆర్ కు టిట్ ఫర్ టాట్ సమాధానం ఇచ్చినట్లవుతుందన్న అభిప్రాయం ఉంది. కవిత తన కాంగ్రెస్ లో సంప్రదింపుల వార్తలను ఖండించి.. తాను బీఆర్ఎస్ లో ఉంటానని ప్రకటన చేసే వరకూ ఇలాంటి వార్తలు వస్తూ ఉంటాయి. కాంగ్రెస్ మంత్రి పదవుల్ని కూడా భర్తీ చేయాల్సి ఉంది.

## జై హింద్ యాత్ర.ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి.శ్రీహరి



**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

హైదరాబాద్ బాచుపల్లి లో ఏఐసీసీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జైహింద్ యాత్ర ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి మరియు మంత్రులు,సహచర ఎమ్మెల్యేలతో పాటు ర్యాలీలో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ వాకిటి శ్రీహరి బాచుపల్లి వీఎన్ఆర్ కళాశాలనుండి కేజీఆర్ కన్వెన్షన్ వరకు సాగిన జైహింద్ ర్యాలీ యాత్రకు భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు.,అబిమానులు

## యూపీ షార్ప్ షూటర్ నవీన్ కుమార్,ఎన్ కౌంటర్?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29**

ఉత్తరప్రదేశ్లో జరిగిన ఓ పోలీసు ఎన్కౌంటర్లో లారెన్స్ బిష్ణోయ్ ముఠాకు చెందిన కీలక సభ్యుడు, షార్ప్షూటర్ నవీన్కుమార్ ప్రాణాలు కోల్పోయాడు. అతడిపై హత్యలు, దోపిడీ లు సహా 20కి పైగా క్రిమి నల్ కేసులు ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్లోని హాపూర్ ప్రాంతంలో యూపీ స్పెషల్ టాస్క్ఫోర్స్ ఎస్టీఎఫ్, దిల్లీ పోలీసులు గురువారం రాత్రి సంయుక్తంగా ఒక ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్ జరుగుతుండగా లారెన్స్ బిష్ణోయ్ ముఠా సభ్యుడు నవీన్కుమార్ అక్కడికి చేరుకున్నాడు. పోలీసులను గమనించిన వెంటనే వారిపై కాల్పులకు తెగబడ్డాడని, అనంతరం సమీపంలోని అటవీ ప్రాం తంలోకి పారిపోవడానికి విఫలయత్నం చేశాడని అధికారులు తెలిపారు.

ఈ క్రమంలో పోలీసులు ఆత్మరక్షణ కోసం ఎదురు కాల్పులు జరపగా నవీన్ కుమార్కు తీవ్ర గాయాల య్యాయి. వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

మరణించిన నవీన్ కుమార్ను ఘజియాబాద్ జిల్లా పరిధిలోని లోని ప్రాంతానికి చెందినవాడిగా గుర్తించారు. లారెన్స్ బిష్ణోయ్ ముఠాలో నవీన్ కుమార్ షార్ప్షూటర్గా చురుగ్గా వ్యవహరిస్తున్నా డని, ముఠాలోని మరో కీలక సభ్యుడు హాషీం బాబాతో కలిసి పలు నేరాలకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

దిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో అతడపై హత్య, హత్యా యత్నం, కిడ్నాప్, దోపిడీ వంటి తీవ్రమైన నేరాలకు సంబంధించి సుమారు 20 కేసులు నమోదై ఉన్నా యని అధికారులు పేర్కొ న్నారు. లారెన్స్ బిష్ణోయ్ ముఠా గత కొంతకాలంగా దేశవ్యాప్తంగా పలు నేర కార్యకలాపాలతో వార్తల్లో నిలుస్తోంది. బాలీవుడ్ నటుడు సల్మాన్ఖాన్కు ఈ ముఠా నుంచి అనేకసార్లు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే.

అంతేకాకుండా, సల్మాన్ స్నేహితుడు, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీని కూడా ఈ ముఠా సభ్యులే దారుణంగా హత్య చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం లారెన్స్ బిష్ణోయ్ జైల్లో ఉన్నప్పటికీ, అక్కడి నుంచే సెల్ఫోన్ల ద్వారా తన అనుచరులతో నిరంతరం టచ్లో ఉంటూ నేరాలకు, హత్యలకు ప్రణాళికలు రచిస్తున్నాడనే ఆరోపణలు తరచూ వినిపి స్తున్నాయి.ఇప్పుడు నవీన్కుమార్ ఎన్కౌంటర్ ఘటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## నాపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదు కవిత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29**

టీ.జీ. బి ఆర్ ఎస్ చేయాల్సిన సగం పనులను జాగృతి తరఫున తాను చేస్తున్నానని ఎం ఎల్ సి కవిత చెప్పారు. తనపై వస్తున్న తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించడం లేదని నిలదీశారు. దూతలను పంపి రాయబారాలు చేస్తే ఏం లాభమని ప్రశ్నించారు. కె.సి.ఆర్. నోటీసులొస్తే ఎవరూ స్పందించలేదని, మరో నేతకు వస్తే ఎందుకు హంగామా చేశారంటూ ఫైరయ్యారు. పార్టీలో కోవర్టులు ఉన్నారని ఒప్పుకుంటున్నప్పుడు వాళ్లను ఎందుకు పక్కన పెట్టడం లేదని దుయ్యబట్టారు

## సరిహద్దు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ వాయిదా




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : పాకిస్తాన్ సరిహద్దు రాష్ట్రాలైన రాజస్థాన్, పంజాబ్, హర్యానాలలో గురువారం నుంచి నిర్వహించనున్న మాక్ డ్రిల్స్ వాయిదా పడ్డాయి. ఈ మేరకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వాయిదా వేసినట్లు ప్రకటించాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు గురువారం జరగాల్సిన సమగ్ర పౌర రక్షణ విన్యాసాలు ఆపరేషన్ షీల్డ్ను వాయిదా వేస్తున్నట్లు హర్యానా హోం శాఖ ప్రకటించిందని ఒక అధికారిక ప్రకటన తెలిపింది

## వన మహోత్సవంలో పండ్లు, ఔషధ మొక్కలను కూడా ఎక్కువగా నాటేలా చూడాలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా.....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే, 29నివాస్ న్యూస్ ప్రతినిధి: వన మహోత్సవంలో పండ్లు, ఔషధ మొక్కలను కూడా ఎక్కువగా నాటేలా చూడాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా అన్నారు గురువారం కలెక్టరేట్ లోని విసి హాల్ లో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టరు హజరైనారు. గ్రామీణాభివృద్ధి, అటవీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనల్లతో వన మహోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ వర్షకాలం ముందుగానే మొదలైనందున ఈ సారి మొక్కలు నాటే కార్యక్రమం వన మహోత్సవం కార్యక్రమాన్ని కూడా ముందుగానే అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. గ్రామీణాభివృద్ధి, అటవీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనల్లతో వన మహోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని మున్సిపాలిటిలు మొక్కలు నాటేందుకు సిద్దంగా ఉండాలని అందుకు అవసరమైన కార్యాచరణ, ప్రణాళిక దిశగా వెళ్లాలని సూచించారు. జిల్లాలో 70.604 లక్షల వరకు మొక్కలను రోడ్లకు ఇరువైపుల, ప్రభుత్వ పాఠశలలో, ప్రభుత్వ సంస్థల్లో మొక్కలను విరివిగా నాటి లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ మొక్కలలో పండ్లు, ఔషధ మొక్కలతో పాటు ఈత మొక్కలను తప్పనిసరిగా 10 శాతం నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి ప్రతిరోజు నీళ్లు అందించడం, ఎరువు వేయాలడం వంటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు.మొక్కలు నాటేందుకు సరిపడా స్థలాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. మొక్కలు నాటిన స్థలాలను జియో ట్యాగింగ్ ద్వారా టి జి ఎఫ్ ఎం ఐ ఎస్ వెబ్ సైట్ లో ప్రతిరోజు నమోదు చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా అటవీ శాఖాధికారి జానకిరాం, పర్యాటక శాఖాధికారి శ్రీధర్, ఆర్ అండ్ బిఈఈ శ్రీనివాస్ మూర్తి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, హౌజింగ్ పిడిరమణ మూర్తి, హెచ్ఎండిఎ, జిహెచ్ ఎంసి, అటవీ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కలాల్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో స్వచ్ఛందంగా భారీగా చేరిన చిట్యాల గ్రామ యువకులు






నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. జనసేన పార్టీ ఉపాధ్యక్షులు టీ టీ డి బోర్డ్ మెంబెర్ మహేందర్ రెడ్డి తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మక్తల్ మండలం చిట్యాల గ్రామానికి చెందిన నితిన్ కమ్మరి శ్రీనివాస్ మరియు నర్సింహా ఆహ్వానం మేరకు వెళ్లిన డాక్టర్ కలల్ మణికంఠ గౌడ్ మరియు నియోజకవర్గం సీనియర్ నాయకులు హనుమంతు,రామన్ గౌడ్ ,గౌడి బాల్ రెడ్డి, శివ, భీమేష్ ,పరుశురాం,మొదట స్టానిక ఆంజనేయ స్వామి దేవాలయం లో పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి, నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ నేతృత్వంలో మక్తల్ మండలం , చిట్యాల గ్రామకు చెందిన నితిన్ కమ్మరి శ్రీనివాస్ మరియు నర్సింహా చొరవతో 40 మంది యువకులకు జనసేన పార్టీ కండువా కప్పి సాధారంగా వారిని పార్టీ లోకి స్వాగతించడం జరిగింది. తదనంతరం డాక్టర్ కలల్ మణికంఠగౌడ్ మాట్లాడుతూ భవిష్యత్ లో తెలంగాణ లో జనసేన పార్టీ ఎనలేని శక్తి గా ఎదిగి ప్రభుత్వ స్థాపన దిశగా అడుగులేస్తోంది అని, చిట్యాల యువకులు జనసేన పార్టీ కి మద్దతుగా పార్టీ లో చేరినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన స్థానం కల్పిస్తామని, జనసేన పార్టీ స్థానిక ప్రజల యొక్క వివిధ సమస్యలపైన పోరాటాలు చేస్తూ పూర్తిస్థాయిలో సమస్యలను పరిష్కారం చూపే విధంగా ప్రజలకి మీ ద్వారా నమ్మకం, భరోసా ఇవ్వాలని తెలిపారు మరియు రానున్న స్థానిక ఎన్నికలలో జనసేన పార్టీ మన మక్తల్ నియోజక వర్గం లో కూడా సత్తా చాటలని తెలిపారు. కొత్తగా పార్టీ లో చేరిన వారు నరేష్, నరసింహ, దత్తు, రాములు, నితిన్, అశోక, రాజు, పర్శరాములు, అంజి, అనిల్, మంజునాథ్, సునీల్, ఎం..నర్సింహా, మహిబుబ్ అలీ,వెంకటేష్,బాలరాజ్, రమేష్, పవన్, తదితరులు. లిఈ కార్యక్రమం లో మక్తల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు హన్మంత్, గౌడి బాల్ రెడ్డి, రామన్ గౌడ్,భీమేష్, శ్రీను, శివ,పర్శరాములు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు

## నేటితో మూడవరోజు ఘనంగా మహానాడు

**అమరావతి నివాస్ న్యూస్ మే 29**



కడప జిల్లాలో టీడీపీ మహానాడు' అంగరంగ వైభవంగా జరుగుతోంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద పండగగా భావించే మహానాడులో ఇప్పటికే రెండు రోజులు విజయవంతగా పూర్తయ్యా యి. ఉదయం 10 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు నిర్విరామంగా సమా వేశాలు నిర్వహించారు. పసుపు పండగలో రెండోరోజు ప్రతినిధుల సమావేశాలు ముగిశాయి. ఇక ఈరోజు చివరి రోజైన గురువారం భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సభ జరుగుతుంది. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వ పాలనలో సాధిం చిన విజయాలు, సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ పాలన సాగిన తీరు, భవిష్యత్తు లక్ష్యాలపై పార్టీ అధినేత, ముఖ్య నాయకులు దిశానిర్దేశం చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నలుమూలల నుంచి లక్షల సంఖ్యలో జనాలు తరలిరానున్నారు. గురువారం సమావేశం జరిగే చోట లక్ష మందికి భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. కడపకు వచ్చే మార్గాల్లో మరో 2 లక్షల మందికి భోజన ఏర్పాట్లు చేశా రు.మహానాడుకు రాష్ట్రం నలుమూలల నుంచి టీడీపీ పార్టీ నాయకులు, కార్యక ర్తలు రెండోరోజు తరలి వచ్చారు. మొదటి రోజు కంటే రెండో రోజు ఎక్కువ సంఖ్యలో వచ్చారు. ఇక మూడో రోజు మరింత ఎక్కువగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనాలు రానున్నారు. ట్రాఫిక్కు ఎలాంటి ఇబ్బందీ లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు. వచ్చిన వారందరికీ భోజనం ఏర్పాటు చేశారు. గత 4-5 రోజుల నుంచి కడప మొత్తం పసుపు జెండాలు, పచ్చని తోర ణాలతో కళకళలాడుతోంది.

## డివైడర్లపై చెత్త వేస్తే రూ.వెయ్యి ఫైన్



యర్రగొండపాలెం :**నివాస్ న్యూస్ ప్రతినిధి**

యర్రగొండపాలెం పట్టణంలోని డివైడర్లపై చెత్త వేస్తే రూ.వెయ్యి ఫైన్ విధిస్తామని సర్పంచ్ రామావత్ అరుణాబాయి తెలిపారు. గురువారం ఆమె యర్రగొండపాలెం పట్టణంలో పారిశుధ్య కార్మికులతో కలిసి పర్యటించారు. డివైడర్లపై ఉన్న చెత్తా చెదారాలను కార్మికుల చేత తొలగింపజేశారు. ఈ సందర్భంగా అరుణాబాయి మాట్లాడుతూ చెత్తా చెదారాన్ని పంచాయతీ వారు ఇచ్చిన డస్ట్ బిన్నుల్లో వేసి ఉదయాన్నే చెత్త బండి మీ ఇంటి ముందుకు వచ్చినప్పు డు అందులో పడేయాలన్నారు. అంతేకానీ డివైడర్లపై వేసి దోమలకు నిలయంగా మార్చకూడదని చెప్పారు. డివైడర్లపై చెత్త వేస్తే రూ.వెయ్యి ఫైన్ విధిస్తామని హెచ్చరించారు. వర్షాలు కురవనున్న నేపథ్యంలో పంచాయతీని పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు.

# మున్సిపాలిటీ కార్పొరేషన్ గా కొత్తగూడెం



హైదరాబాద్ నివాస్ న్యూస్ 29

తెలంగాణ ప్రభుత్వం కొత్తగూడెం ని కార్పొరేషన్ గా ప్రకటిస్తూ గత నెలలోనే అసెంబ్లీలో బిల్లును ఆమోదించింది. కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీ, సుజాత నగర్ మండలం లోని ఏడు పంచాయతీలని ఏర్పాటు చేస్తున్నట్లు అసెంబ్లీలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటన చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ లో 97,337 మంది జనాభా, పాల్వంచ మున్సిపాలిటీలో 89,721 మంది జనాభా, సుజాత నగర్ ఏడు పంచాయతీలు 11,124 మంది జనాభాతో కలిపి మొత్తం 1,98,182 మంది జనాభా నూతన కొత్తగూడెం కార్పొరేషన్ లో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కొత్త గూడెన్ని మున్సిపాలిటీ కార్పొరేషన్ గా అఫ్ గ్రేడ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు జీవో విడుదల చేసింది, కాగా కొత్తగూడెం మున్సిపాలిటీ కమిషనర్ సుజాతను నూతన కార్పొరేషన్ కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జీవో విడుదల కావడంతో కొత్తగూడెం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ కవితకు షోకాజ్ నోటీసులు?



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29

బిజెపిలో టిఆర్ఎస్ పార్టీని విలీనియం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు అంటూ ఎమ్మెల్సీ కవిత ఇవ్వాలా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే మరి కాసేపట్లో ఆమెకు షోకాజ్ నోటీసులు ఇచ్చేందుకు బిఆర్ఎస్ హై కమాండ్ సిద్ధమైనట్టు తెలుస్తుంది.

పార్టీలోని నేతలపై విమర్శలు చేసినందుకు, అంతర్గత వ్యవహారాల గుర్తించి మాట్లాడినందుకు మరికొద్దిసేపట్లో బీఆర్ఎస్ ఆమెకు షోకాజ్ నోటీసులు ఇవ్వబోతున్నట్టు సమాచారం అందుతోంది. కేసీఆర్కు రాసిన లేఖ లీక్ అవ్వడం, ఆమెపై సోషల్ మీడియాలో దాడి జరగ డంతో కవిత మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన సంగతి తెలిసిందే.

ఈ చిట్ చాట్లో కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీలో బీఆర్ఎస్ను విలీనం చేయడానికి కుట్ర జరుగుతోందని ఆరోపించా రు.తాను తన తండ్రికి ఎన్నిసార్లైనా లేఖలు రాస్తానని అడగడానికి మీరెవరు అంటూ కేటీఆర్పై పరోక్షంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

తన లేఖను ఎవరు లీక్ చేశారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తనకు కేసీఆర్ ఒక్కరే బాస్ అని స్పష్టం చేశారు. తనపై జైలుకు వెళ్లిన నాటి నుండి కుట్ర జరుగుతోందని అన్నారు. తనపై తప్పుడు వార్తలువ వస్తే బీఆర్ఎస్ ఎందుకు స్పందించలేదని నిలదీశారు. పార్టీ వాళ్లే సోషల్ మీడియాలో తనపై టార్గెట్ చేశారని ఆరోపించారు.

వీటితో పాటూ కవిత మరికొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఆమెకు బీఆర్ఎస్ షోకాజ్ నోటీసులు ఇవ్వనుంది అనే ప్రచారం జరుగుతోంది. ఒకవేళ షోకాజు నోటీసులు ఇస్తే కవిత ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అనేది కూడా ఆసక్తికరంగా మారింది.

# గద్దర్ అవార్డులను ప్రకటించిన జయసుధ, దిల్ రాజు. ఉత్తమ నటుడు అల్లు అర్జున్!




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29

తెలంగాణలో 'గద్దర్ ఫిల్మ్ అవార్డుల'ను ప్రకటించిన ప్రభుత్వం 14 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ సినీ పురస్కారాలు జ్యూరీ ఛైర్పర్సన్ జయసుధ, ఎఫ్డీసీ ఛైర్మన్ దిల్ రాజు వివరాల వెల్లడి 2024 ఉత్తమ చిత్రంగా 'కల్కి 2898 ఏడీ' ఎంపిక 'పుష్ప 2' చిత్రానికిగానూ అల్లు అర్జున్కు ఉత్తమ నటుడి పురస్కారం ఎన్టీఆర్, రఘుపతి వెంకయ్య వంటి ప్రముఖుల పేర్లతో ప్రత్యేక అవార్డులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న 'గద్దర్ ఫిల్మ్ అవార్డుల'ను జ్యూరీ ఛైర్పర్సన్, ప్రముఖ నటి జయసుధ ప్రకటించారు. గురువారం ఎఫ్డీసీ ఛైర్మన్ దిల్ రాజుతో కలిసి ఆమె మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. సుమారు 14 సంవత్సరాల విరామం అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఈ సినిమా పురస్కారాలను ప్రకటించడం గమనార్హం. ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ స్మారకార్థం ఈ అవార్డులకు ఆయన పేరు పెట్టారు. ఈ అవార్డుల కోసం మొత్తం 1248 నామినేషన్లు వచ్చినట్లు జయసుధ తెలిపారు. వీటిని జ్యూరీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి విజేతలను ఎంపిక చేశారని వివరించారు. 2014 జూన్ నుండి 2023 డిసెంబర్ 31 వరకు విడుదలైన చిత్రాలకు సంబంధించి, ప్రతి ఏడాదీ ఒక ఉత్తమ చిత్రానికి అవార్డు ప్రకటిస్తున్నారు. అలాగే, 2014 నుండి 2023 మధ్య సెన్సార్ పూర్తి చేసుకున్న చిత్రాలను ఇతర కేటగిరీల కింద పరిగణనలోకి తీసుకున్నారు. ఇక 2024 సంవత్సరానికి సంబంధించి అన్ని విభాగాల్లోనూ అవార్డులను ప్రకటించారు. ఈ పురస్కారాల్లో తెలుగు చిత్రాలతో పాటు ఉర్దూ సినిమాలకు కూడా ప్రాధాన్యత కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటీనటులతో పాటు మొత్తం 21 మందికి వ్యక్తిగత, స్పెషల్ జ్యూరీ అవార్డులను అందించనున్నారు. వీటితో పాటు తెలుగు సినిమాకు సేవలందించిన లెజెండ్స్ గౌరవార్థం ఎన్టీఆర్, పైడి జయరాజ్, బీఎన్ రెడ్డి, నాగిరెడ్డి-చక్రపాణి, కాంతారావు, రఘుపతి వెంకయ్య వంటి వారి పేర్లతో ప్రత్యేక పురస్కారాలను కూడా ఏర్పాటు చేసినట్లు జయసుధ, దిల్ రాజు వెల్లడించారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు.

2024 సంవత్సరానికి ప్రకటించిన కొన్ని ప్రధాన అవార్డులు
మొదటి ఉత్తమ చిత్రం: కల్కి 2898 ఏడీ
రెండో ఉత్తమ చిత్రం. పొట్టేల్
మూడో ఉత్తమ చిత్రం. లక్కీ భాస్కర్
ఉత్తమ నటుడు. అల్లు అర్జున్ (పుష్ప 2)
ఉత్తమ నటి: నివేతా థామస్ (35 ఇది చిన్న కథ కాదు)
ఉత్తమ దర్శకుడు. నాగ్ అశ్విన్ (కల్కి)
ఉత్తమ సహాయ నటుడు ఎస్.జె. సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి: శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)
ఉత్తమ సంగీత దర్శకుడు: భీమ్స్ (రజాకార్)
ఉత్తమ నేపథ్య గాయకుడు: సిద్ శ్రీరామ్
(ఊరి పేరు భైరవకోన -'నిజమే నే చెబుతున్నా' పాటకు)
ఉత్తమ నేపథ్య గాయని: శ్రేయ ఘోషల్
(పుష్ప 2 - 'సూసేకి అగ్గిరవ్వ కళ్లెత్తితే' పాటకు)
ఉత్తమ హాస్య నటులు: సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా 2)
ఉత్తమ బాల నటులు: మాస్టర్ అరుణ్ దేవ్
(35 ఇది చిన్న కథ కాదు), బేబీ హారిక
ఉత్తమ కథా రచయిత: చంద్రబోస్ (రాజూ యాదవ్)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్: విశ్వనాథ్ రెడ్డి (గామి).

# బి ఆర్ ఎస్ ను బీజేపీలో కలపాలని చూస్తున్నారు కవిత



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ను బీజేపీలో కలపాలని చూస్తున్నారని అన్నారు. బీజేపీలో విలీనం చేయొద్దని తాను జైల్లో ఉన్నప్పుడే చెప్పానని తెలిపారు. తన లేఖను ఎవరు బయటపెట్టారో చెప్పమంటే తనపై దాడి చేస్తున్నారని అన్నారు.

# ఇక మీదట చిరునామాలకు డిజిటల్ పిన్ కోడ్ లు! కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో చిరునామాలకు ప్రత్యేక ఐడి

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29

ప్రజల సంప్రదింపులకు త్వరలో ముసాయిదా పాలసీ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కొత్త బిల్లును ప్రవేశపెట్టే ఛాన్స్ దేశంలోని ప్రతి పౌరుడికి ప్రత్యేకమైన అధికార గుర్తింపు ఆధార్ ఉన్నట్లే, ప్రతి చిరునామాకు ఒక ప్రత్యేకమైన డిజిటల్ ఐడీని తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇళు, స్థలాలను మరింత కచ్చితత్వంతో, వేగంగా గుర్తించేందుకు ఈ ప్రత్యేక ఐడీ ఉపయోగపడుతుంది. దీని వల్ల డోర్ డెలివరీ సేవలు మరింత సజావుగా అందించడానికి దోహదపడుతుంది. ప్రస్తుతం దేశంలో చిరునామా డేటా నిర్వహణకు సంబంధించి ఎటువంటి ప్రామాణిక వ్యవస్థ లేదు. దీంతో కొన్ని ప్రైవేటు సంస్థలు వ్యక్తుల అనుమతి లేకుండా వారి చిరునామా సమాచారాన్ని సేకరించి దుర్వినియోగం చేస్తున్నాయి. దీన్ని అరికట్టేందుకు దేశ డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) వ్యవస్థకు భౌతిక చిరునామాలను కూడా జోడించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ప్రధాన మంత్రి కార్యాలయం పర్యవేక్షణలో తపాలా శాఖ ఈ ప్రాజెక్టును అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తోంది. ముసాయిదా పాలసీని త్వరలోనే ప్రజల సంప్రదింపుల కోసం విడుదల చేయనున్నారు. ఈ ఏడాది




చివరికల్లా కొత్త వ్యవస్థ తుది రూపు దాల్చే అవకాశం ఉంది. ఈ డిజిటల్ అడ్రస్ ఫ్రేమ్వర్క్ను పర్యవేక్షించడానికి అధికారికంగా ఒక అథారిటీని ఏర్పాటు చేయడానికి పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కొత్త బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. డిజిపిన్ (డిజిటల్ పోస్టల్ ఇండెక్స్ నంబర్) కచ్చితమైన మ్యాప్ కోఆర్డినేటర్ల ఆధారంగా ప్రతి చిరునామాకు విశిష్టమైన పది అంకెల ఆల్ఫాన్యూమరిక్ కోడ్ ఇస్తారు. పెద్ద ప్రాంతాలను కవర్ చేసే సాంప్రదాయ పిన్ కోడ్ మాదిరిగా కాకుండా డిజిపిన్లు వ్యక్తిగత గృహాలు లేదా వ్యాపార సంస్థలకు స్పష్టమైన కచ్చితత్వాన్ని అందిస్తాయి.

# కేటీఆర్ పేరెత్తకుండా తీవ్రంగా విరుచుకుపడిన కవిత కొత్త పార్టీపై స్పందన

**బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై ఎమ్మెల్సీ కవిత తీవ్రస్థాయిలో ధ్వజం**
**పార్టీని నడిపే సత్తా లేనివారు తనకు నీతులు చెబుతున్నారని ఘాటు వ్యాఖ్యలు**
**తాను అడ్డుగా ఉన్నాననే కొందరు తనను దూరం పెట్టాలని చూస్తున్నారని ఆరోపణ**
**కాంగ్రెస్ పార్టీతో 2013 తర్వాత తాను మాట్లాడలేదని కవిత స్పష్టీకరణ**
**తాను కూడా కేసీఆర్ లాగే మొండిదాన్నని, ఎవరికీ భయపడనని వ్యాఖ్య**
**లవర్కింగ్ ప్రెసిడెంట్ కేవలం ట్వీట్లకే పరిమితమైతే ఎలాగని ప్రశ్న**

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29

బీఆర్ఎస్లో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై పరోక్షంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను కాంగ్రెస్ పార్టీతో టచ్లో ఉన్నానన్న ప్రచారాన్ని ఖండించిన ఆమె, తాను చివరిసారిగా కాంగ్రెస్తో మాట్లాడింది 2013లోనేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్ను బీజేపీలో విలీనం చేసేందుకు 101 శాతం ప్రయత్నాలు జరుగుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు.

కేటీఆర్పై పరోక్ష విమర్శలు

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చేయాల్సిన పని చేయకుండా, కేవలం ట్వీట్లకే పరిమితమైతే ఎలా అని కవిత కేటీఆర్ను ఉద్దేశించి ప్రశ్నించారు. పార్టీని నడిపించే సత్తా లేనివారు తనకు నీతులు చెబుతున్నారని ఆమె మండిపడ్డారు. తాను లేఖ ఎందుకు రాశానని అంటున్నారని, గతంలో వంద లేఖలు రాశానని, వాటిని కేసీఆర్ చదివాక ప్రతిసారీ చించివేసేవారని గుర్తు చేసుకున్నారు. ఈసారి తన లేఖ ఎందుకు బయటకు వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీలో ఒక నాయకుడికి నోటీసులు వస్తే లేని హడావుడి, మరో నాయకుడికి ఇస్తే ఎందుకని ఆమె నిలదీశారు. తనపై మద్యం కుంభకోణం విషయంలో ఆరోపణలు వచ్చినప్పుడు రాజీనామా చేస్తానంటే కేసీఆర్ వద్దని చెప్పారని కవిత గుర్తుచేశారు.

నన్ను అణగదొక్కాలని చూస్తున్నారు

తాను పార్టీకి అండగా ఉన్నప్పటికీ కొందరు తనను దూరం పెట్టాలని చూస్తున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా కేసీఆర్ లాగే "తిక్కదాన్ని" అని, ఎవరికీ భయపడనని స్పష్టం చేశారు. తన ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆమె ఆరోపించారు. అంతర్గత విషయాలపై తాను రాసిన లేఖను ఎందుకు బయటపెట్టారని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చినప్పుడు బీఆర్ఎస్ ఏం చేసిందని నిలదీశారు. పార్టీ చేయాల్సిన పనుల్లో సగం తానే చేస్తున్నానని, కడుపులో బిడ్డను పెట్టుకుని ఊరూరా




తిరిగానని ఆమె అన్నారు.

పార్టీ ఫోరంపై అసంతృప్తి

పార్టీ ఫోరంలో మాట్లాడమని అంటున్నారని, ఫోరం లోపల ఏముందని, అందుకే బయట మాట్లాడుతున్నానని కవిత తెలిపారు. తనకు వెన్నుపోటు రాజకీయాలు తెలియవని, తాను ముందొకటి వెనుక మరొకటి మాట్లాడనని అన్నారు. వరంగల్ మీటింగ్ విజయవంతమైందని చెప్పుకునే వారిని చూసి జనం నవ్వుతున్నారని ఆమె ఎద్దేవా చేశారు. పార్టీని బలోపేతం చేసే తీరు ఇదేనా అని ప్రశ్నించారు. "లీకు వీరులను బయటపెట్టమంటే, గ్రీకు వీరుల్లా నాపై విరుచుకుపడుతున్నారు" అని కవిత వ్యాఖ్యానించారు.

కేసీఆర్తో భేటీపై సస్పెన్స్

తాను కేసీఆర్ను ఎప్పుడు కలిసేది చెప్పనని, దానికి ఎలాంటి డెడ్లైన్ లేదని కవిత తెలిపారు. కొత్త పార్టీ పెట్టాల్సిన అవసరం లేదని, ఉన్న పార్టీని కేసీఆర్ కాపాడుకుంటే చాలని సూచించారు. కొందరు తామే కేసీఆర్ను నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారని, ఆయనను నడిపించే వారు ఉన్నారా అని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ అని కవిత వ్యాఖ్యానించారు. పెయిడ్ ఆర్టిస్టులతో తనను తిట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ నాయకత్వంలో తప్ప ఎవరి నాయకత్వంలోనూ పని చేసేది లేదని స్పష్టం చేశారు.

# గోపాల్పూర్ చెరువు సుందరి కరణ సమస్యను రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి వివరిస్తున్న సిపిఎం హన్మకొండ కమిటీ....





హన్మకొండ జిల్లా, మే 29 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హనుమకొండ పశ్చిమ మండల కమిటీ హనుమకొండ జిల్లాకు మొదటిసారిగా వచ్చిన రాష్ట్ర కార్యదర్శి కి భూ పోరాట కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శిలు మండల కమిటీ సభ్యులు సాలువతో సన్మానించి గోపాల్ పూర్ గుడిసేవాసుల సమస్యల్ని వివరించారు చెరువు సుందరి కర్ణ పేరుతోనే పేదోళ్లను తొలగించడం కోసము అధికారంలో ఉన్నటువంటి పార్టీ ప్రజాప్రతినిధులు అధికారులు ఈ ప్రయత్నం చేస్తున్నారు దాన్ని వెంటనే విరమించుకోవాలి కబ్జాయిన భూమిని వెలికి తీయాలి అలాగే వడ్డేపల్లి చెరువు నుండి డ్రాప్ వాల్ తులసి బారు వరకు నిర్మించి వరద రాకుండా ఆ ప్రాంతాన్ని అన్ని కాలనీలను కాపాడి శాశ్వత పనులు చేయాలని సిపిఎం పార్టీ హనుమకొండ పశ్చిమ మండల కమిటీ రాష్ట్ర కార్యదర్శి వివరించడం జరిగింది జాన్ వెస్లీ గారు పూర్తి మద్దతుగా ఉంటుందని రాష్ట్రవ్యాప్తంగా పేదల జోలికొస్తే దేనికైనా రాష్ట్ర పార్టీ అంత మీకు సపోర్టుగా ఉంటుంది గోపాల్పూర్ హనుమకొండ జిల్లాలో పేదల గుడిసెలు కాపాడడం కోసం గుడిసెలు వేసుకున్న ప్రజల జోలికి వస్తే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేస్తామని ఈ ప్రభుత్వాలు కబ్జాదారులకు పక్కన ఉందా పేదల పక్కన ఉంటాదా తెలుసుకోవలసిన వారైనని పేద ప్రజలకు చెరువులో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు మీ వెనక పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని విశ్వాసాన్ని ప్రకటించారు ఈ కార్యక్రమంలో సిపిఎం హనుమకొండ పశ్చిమ మండల కార్యదర్శి వి వీరన్న సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య మండల కమిటీ సభ్యులు వీ రాజు శాఖకార్యదర్శి చారిజగన్ రమేష్సబితారాధిక స్వప్న పాల్గొన్నారు

# ఫ్లీట్ రివ్యూకు పూర్తి సహకారం

అమరావతి బ్యూరో : భారత నౌకాదళం ఆధ్వర్యాన వచ్చే ఏడాది ఫిబ్రవరిలో విశాఖలో నిర్వహించనున్న అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో అందిస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. విశాఖపట్నం తూర్పు నావికాదళం చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైఎస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని బుధవారం కలిశారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. ఫ్లీట్ రివ్యూకు రాష్ట్రపతి, ప్రధాన మంత్రి సహా వివిధ దేశాల నావికాదళ అధికారులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నందున అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. రివ్యూ సందర్భంగా విశాఖ నగరాన్ని అన్ని విధాలా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా రహదారులను, పోర్టు ట్రస్ట్, ఎన్హెచ్ఎఐ, తూర్పు నావికాదళం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ప్రగతిలో ఉన్న వివిధ సివిల్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సుందరీకరణ, ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరేందిర ప్రసాద్కు



సూచించారు. తూర్పు నావికాదళం వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా మాట్లాడుతూ.. వచ్చే ఫిబ్రవరి 14 నుంచి 24 వరకూ భారత నావికాదళం ఆధ్వర్యాన అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ, మిలాన్ 2026 ఈవెంట్లు జరగనున్నాయని తెలిపారు.

## 12 లక్షల లంచం డిమాండ్ చేసిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు....



రంగారెడ్డి జిల్లా మే, 29 నివాస్ న్యూస్ ప్రతినిధి:-ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయంలో ఒక వ్యక్తి ఆదిబట్లలో ఉన్న తన 7 గుంటల భూమిని నిషేధిత జాబితా నుండి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని విజ్ఞప్తి చేయగా, రూ.12 లక్షలు లంచం డిమాండ్ చేసిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణ రూ.9 లక్షలకు ఒప్పందం కుదుర్చుకోగా, వెంటనే రూ.4 లక్షలు చెల్లించాలని, లేకపోతే పని జరగదని డిమాండ్ చేసిన ఆర్ఐ కృష్ణ దీంతో నిస్సహాయ స్థితిలో ఏసీబీని ఆశ్రయించగా, విచారణ జరిపి పక్కా ఆధారాలతో ఆర్ఐ కృష్ణను అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు....

## ప్రభుత్వ ఆసుపత్రి లో జిల్లా కలెక్టర్ సతీమణి కాన్పు





**భద్రాద్రి కొత్తగూడెం, నివాస్ న్యూస్ మే 29**

పాల్వంచ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌జీతేష్ విపాటిల్ సతీమణి శ్రద్ధ జీతేష్ వి పాటిల్. తల్లీ, బిడ్డ ఆరోగ్యం, క్షేమం. చాలకాలంగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలోనే పరీక్షలు చేయించుకుంటున్న కలెక్టర్ సతీమణి.ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచుతున్న కలెక్టర్లు

## తెలంగాణలో మరో కొత్త పథకం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29**

కౌమార బాలికల్లో రక్తహీనతను నివారించేందుకు ఇందిరమ్మ అమృతం ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణ ను నిర్మిద్దాం అన్న నినాదంతో సరికొత్త పథకం 14 నుంచి 18 ఏళ్ల వయసుగల అమ్మాయిలకి అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రతి రోజు ఒక చిక్కి. పల్లీ పట్టీ , చిరుధాన్యాల పట్టీ లను అంద చేయనున్న ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద భద్రాద్రి కొత్తగూడెం, కుమ్రం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అమలు భద్రాద్రి జిల్లాలోని కొత్తగూడెంలో నేడు ప్రారంభించనున్న మంత్రి సీతక్క

## పార్లమెంటు ప్రత్యేక సమావేశం వేయండి : ప్రతిపక్ష పార్టీల లేఖ

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : పహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత సంయుక్తంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపక్ష పార్టీలు ఒక లేఖను అందజేసినట్లు సమాచారం. కాంగ్రెస్, సీపీఐ(ఎం), తృణమూల్ కాంగ్రెస్, ఆర్జేడీ వంటి పార్టీలు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించాయి. అయితే వర్షాకాల సమావేశాలు సరిపోతాయని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. పహల్గామ్‌లో తీవ్రమైన భద్రతా లోపం, బాధ్యులను కనుగొనలేకపోవడం, కాల్పుల విరమణలో అమెరికా జోక్యం వంటి అంశాలపై స్పష్టత అవసరమని ప్రతిపక్షం అభిప్రాయపడింది. వర్షాకాల సమావేశాల కోసం వేచి ఉండకుండా వెంటనే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్ చేస్తోంది.

## జూరాల డ్యామ్ గేట్లు ఎత్తివేత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29**

జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల ప్రియదర్శిని డ్యామ్‌కు భారీగా వరద వస్తున్నది. ఎగువ నుంచి 66వేల క్యూసెక్కుల వరద నీరు రావడంతో దాంతో అధికారులు జూరాల డ్యామ్ పదిగేట్లు ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేశారు. రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా అలాగే, పరిసర ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో కృష్ణా నదికి వరద ఉధృతి పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉప నదులకు వరద ఉధృతి పెరిగింది. ఫలితంగా వరద నీరంతా వచ్చి కృష్ణా నదిలో కలుస్తున్నది. ప్రస్తుతం 66వేల క్యూసెక్కుల వరద వస్తుండగా.. రేపటి వరకు వరద లక్ష క్యూసెక్కులకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే ముందస్తుగా జలాశయం నుంచి నీటిని విడుదల చేశారు.

## తెలంగాణ రైతులకు శుభవార్త నిధులు విడుదల

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29 రాష్ట్రంలో ఇటీవల కురిసిన వడగళ్ల వాన కారణంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో భారీగా పంటనష్టం జరిగిన విషయం తెలిసిందే. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో వ్యవసాయశాఖ వారు పంటనష్టం అంచనవేసి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. దాదాపు 29 జిల్లాల్లో 41,361 మంది రైతులకు సంబంధించి 5,528 ఎకరాలలో పంట నష్టం సంభవించిందని అధికారులు అంచనా వేశారు. దీనికి సంబంధించిన రూ.51.528 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం బుధవారం మంజూరు చేసింది. ఈ నిధులను సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకొని త్వరలోనే నష్టపోయిన రైతుల అకౌంట్లలో జమ చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి 36,424 ఏకరాలు, మొక్కజొన్న 3,266 ఎకరాలు, జొన్న 470 ఎకరాలు, ఉద్యాన పంటలు 6,589 ఎకరాలు, ప్రత్తి 4753 ఎకరాలలు మరియు ఇతర పంటలు 477 ఎకరాలలో (ప్రాణహిత వరదల మూలంగా సంభందించిన నష్టం) పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. అయితే మే నెలలో జరిగిన పంటనష్టానికి సంభందించి నివేదిక కూడా సిద్దంచేసి ఈ వారమే పంపగా, వాటికి సంబంధించిన నిధులు మంజూరు కావల్సి ఉన్నదని మంత్రి తెలియజేశారు

జిల్లాల వారీగా పంట నష్టపోయిన వివరాలు

| క్ర సంఖ్య | జిల్లాలు | రైతుల సంఖ్య | పరిహారం (రూ కోట్లలో ) |
|---|---|---|---|
| 1 | సిద్దిపేట్ | 4913 | 6.141 |
| 2 | ములుగు | 2933 | 5.727 |
| 3 | జగిత్యాల | 5099 | 5.453 |
| 4 | మంచిర్యాల | 3017 | 4.597 |
| 5 | మహబూబ్ నగర్ | 3888 | 4.003 |
| 6 | పెద్దపల్లి | 3297 | 3.567 |
| 7 | మహబూబాబాద్ | 3097 | 3.519 |
| 8 | జనగాం | 2160 | 3.364 |
| 9 | నిజామాబాద్ | 1512 | 1.674 |
| 10 | సిరిసిల్ల | 1449 | 1.671 |
| 11 | యాదాద్రి | 1168 | 1.631 |
| 12 | నాగర్ కర్నూల్ | 1034 | 1.588 |
| 13 | మెదక్ | 1313 | 1.144 |
| 14 | సూర్యాపేట్ | 662 | 1.104 |
| 15 | వనపర్తి | 888 | 0.877 |
| 16 | వికారాబాద్ | 912 | 0.764 |
| 17 | నల్గొండ | 710 | 0.759 |
| 18 | కామారెడ్డి | 879 | 0.740 |
| 19 | KB ఆసిఫాబాద్ | 412 | 0.609 |
| 20 | రంగారెడ్డి | 413 | 0.563 |
| 21 | నారాయణపేట్ | 354 | 0.520 |
| 22 | ఖమ్మం | 299 | 0.474 |
| 23 | సంగారెడ్డి | 334 | 0.421 |
| 24 | ఆదిలాబాద్ | 234 | 0.246 |
| 25 | కరీంనగర్ | 193 | 0.146 |
| 26 | నిర్మల్ | 127 | 0.128 |
| 27 | కొత్తగూడెం | 36 | 0.050 |
| 28 | వరంగల్ | 24 | 0.043 |
| | మొత్తం | 41361 | 51.528 |

## మావోయిస్టు కీలక నేత హిడ్మా అరెస్ట్!




ఖమ్మం జిల్లా:మే 29 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మావోయిస్టు అగ్రనేత హిడ్మా ను పోలీసులు ఈరోజు అరెస్ట్ చేశారు. ఒడిశాలో జిల్లా వాలంటరీ ఫోర్స్ ను ఉపయోగించి హిడ్మాను పట్టుకొన్నట్టు పోలీసులు తెలిపారు.మావోయిస్టుల ఏరివేతలో భాగంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టింది. వరుసగా మావోయిస్టులను ఏరివేస్తోంది. ఇటీవల మావోయిస్టు అగ్రనేత బసవరాజు సహా 30 మందికి పైగా మావోయిస్టులు భద్రతా బలగాల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో కొందరు మావోయిస్టు అగ్ర నేతలు తాము లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్నామని పోలీసులకు సమాచారం అందిస్తున్నట్టు ప్రచారం జరిగింది ఈ క్రమంలో పోలీసులు హిడ్మాను అరెస్ట్ చేసినట్టు చెప్పారు. కోరాపుట్ జిల్లాలో హిడ్మా ను అరెస్ట్ చూపించారు పోలీసులు. అతడి వద్ద ఆయుధాలు, మందు గుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాలోని బోయిపారిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్గూడ గ్రామానికి సమీపంలో ఉన్న అటవీప్రాంతంలో హిడ్మాను అరెస్ట్ చేసినట్టు పోలీసులు చెప్పారు.మావోయిస్టు వర్గాల్లో హిడ్మాగా పేరుపొందిన కుంజుమ్ హిడ్మా అలియాస్ మోహన్ ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ లో మావో యిస్టు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. మూడు రాష్ట్రాల ఉమ్మడి యాంటీ- నక్సల్ ఆపరేషన్‌లో సీనియర్ మావోయిస్టు నాయకుడు కుంజమ్ హిడ్మాను అరెస్ట్ చేశారు పోలీసులు. అతని వద్ద ఒక AK-47 రైఫిల్, 35 రౌండ్ల మందుగుండు సామగ్రి, 117 డిటోనేటర్లు (ఎలక్ట్రిక్, నాన్-ఎలక్ట్రిక్), గన్‌పౌడర్, రేడియోలు, కత్తులు, మావోయిస్టు సాహిత్యం సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు

## ఎం ఎస్ పి రైతులకు కేంద్రం గుడ్ న్యూస్ ఆ 14 ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంపు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29**




ఎం.ఎస్.పి రైతులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంచుతూ కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. రైతుల పెట్టుబడిపై 50శాతం లాభం ఉండేలా ధరలు పెంచింది. ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంపు కోసం రూ.2.70 లక్షల కోట్లు కేటాయించింది కేంద్రం. క్వింటా వరి మద్దతు ధర రూ.69కి పెంచి రూ.2,369గా నిర్ణయించింది. 2025-26 ఖరీఫ్ సీజన్ కోసం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను (ఎం.ఎస్.పి) ఆమోదించిన కేంద్ర కేబినెట్ వరి సాధారణ, గ్రేడ్ ఏకి క్వింటా రూ.69 పెంపు

జొన్నలు క్వింటా రూ. 328 పెంపు
సజ్జలు క్వింటా రూ.150 పెంపు
రాగులు క్వింటా రూ.596 పెంపు
మొక్కజొన్న క్వింటా రూ.175 పెంపు
కందిపప్పు క్వింటా రూ.450 పెంపు
పెసర్లు క్వింటా రూ.86 పెంపు
మినుములు క్వింటా రూ.400 పెంపు
వేరుసెనగ క్వింటా రూ.480 పెంపు
పొద్దుతిరుగు క్వింటా రూ.441 పెంపు
సోయాబీన్ క్వింటా రూ.436 పెంపు
కుసుములు క్వింటా రూ.579 పెంపు
ఒలిసెలు క్వింటా రూ.820 పెంపు
పత్తి క్వింటా రూ.589 పెంపు

సగటు ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రెట్లు మద్దతు ధర పెంపు.

## దృశ్యం సినిమా రిపీట్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29**



ప్రియుడితో పారిపోయేందుకు వేరే వ్యక్తిని చంపి.. చీర, పట్టీలు తొడిగి శవాన్ని కాల్చి తాను చనిపోయినట్లు నమ్మించిన వివాహిత గుజరాత్ - జఖోత్రాలో వివాహిత గీతా అహిర్ (22)కు భరత్ (21) అనే యువకుడితో వివాహేతర సంబంధం ఏర్పడి, పారిపోవాలని అనుకున్నారు ఈ క్రమంలో రోడ్డుపై వెళ్తున్న హర్జీభాయ్ సోలంకీ(56) అనే వ్యక్తిని చంపి.. మృతదేహానికి వివాహిత గీత దుస్తులు, పట్టీలు తొడిగి తగలబెట్టారు ఆ కాలిన శవం చూసిన భర్త గీతా శవమేనని భావించగా.. పోలీసుల విచారణలో అది పురుషుడి డెడ్ బాడీ అని తేలింది. విచారణ జరిపిన పోలీసులు భరత్, గీతాను అరెస్టు చేశారు

## హెచ్‌ఎంఐఎస్, రొటాసిల్ వ్యాక్సిన్, క్యాచ్ అప్ క్యాంపెయిన్ పై సమీక్ష మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహణ





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే, 29నివాస్ న్యూస్ ప్రతినిధి:- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సీ. గౌరి ఆధ్వర్యంలో, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం, అంటాయిపల్లిలోని సమావేశ మందిరంలో, శిక్షణ సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (హెచ్ ఎం ఐ ఎస్) రెండు డోసుల రొటాసిల్ వ్యాక్సిన్ పరిచయం టీకా క్యాచ్ అప్ క్యాంపెయిన్ పై సమీక్ష జరిగినది. జిల్లాలోని అన్ని రిపోర్టింగ్ సూపర్వైజర్లు, ఏఎన్ఎమ్ మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. డేటా నమోదు, కొత్త టీకా షెడ్యూల్ అమలు మరియు ఎన్‌ఆర్వీ క్యాంపెయిన్ నిర్వహణ పై పూర్తి వివరాలు అందించబడింది. ఈ సందర్భంగా డా. సీ. గౌరి మాట్లాడుతూ, పిల్లలను జబ్బుల నుండి రక్షించడంలో సమయానికి టీకాలు ఇవ్వడం చాలా ముఖ్యమని అన్నారు. అలాగే, హెచ్‌ఎంఐఎస్ లో ఖచ్చితమైన ప్రతిఒక్కరి డేటా నమోదు చేయడం ద్వారా ఆరోగ్య వ్యవస్థను మెరుగుపరచవచ్చని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. శోభారాణి. జిల్లా టీకాకరణాధికారి డా. కౌశిక్ పాల్గొన్న సిబ్బందికి సాంకేతిక మార్గదర్శకత్వం అందించారు,

## మారువేషంలో అనంతపురం జిల్లా కలెక్టర్ గుంతకల్లు ప్రభుత్వ ఆస్పత్రిలో తనిఖీలు

**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ మే 29**



అనంతపురం జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వినోద్ కుమార్ మారువేషంలో జిల్లాలో పర్యటించారు. ప్రజల సమస్యలను తెలుసుకునే ప్రయత్నంలో భాగంగానే ఆయన ఈ పని చేశారు. ప్రజాసేవకు నూతన మార్గంగా జిల్లా కలెక్టర్ తీసుకున్న చర్యలతో.. అనంతపురం జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే, తాజాగా, కలెక్టర్ వినోద్ కుమార్ మారువేషంలో గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో అర్ధరాత్రి తనిఖీలు చేశారు.ల అయితే, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సామాన్యుడిలా గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో కలియతిరుగుతూ.. రోగుల యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖానికి మాస్క్, మెడలో టవల్ కప్పుకుని ప్రభుత్వ ఆసుపత్రి మొత్తాన్నీ పరిశీలించారు. ఆసుపత్రి బయట చెప్పులు విడిచి వెళ్లి.. రోగులు, ప్రభుత్వాసుపత్రి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు కలెక్టర్ వినోద్ కుమార్.

## ఇరాన్ లో ముగ్గురు భారతీయుల కిడ్నాప్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29**




ఇండియా నుంచి ఇరాన్ వెళ్లిన ముగ్గురు భారతీయులు అక్కడ అదృశ్యమయ్యారు. వారు కిడ్నాప్ కు గురైనట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఇరాన్ లోని ఇండియన్ ఎంబసీకి సమాచారం చేరవేశారు. ఆ ముగ్గురి ఆచూకీ కనిపెట్టాలని వారు ఎంబసీను కోరారు. దీనిపై ఇండియన్ ఎంబసీ వెంటనే స్పందించింది. ముగ్గురు భారతీయులు జాడ తెలియకుండా పోయారని, వారు ఎక్కడున్నారో గుర్తించాలని, వారి భద్రతకోసం చర్యలు తీసుకోవాలని ఇరాన్ ప్రభుత్వానికి బుధవారం విజ్ఞప్తి చేసింది. ముగ్గురు యువకులు పంజాబ్ కు చెందినవారే.

## దళిత భూములకు ఉచిత బోర్లు వేయించాలి

వేంపల్లె :**నివాస్ న్యూస్ ప్రతినిధి** వేంపల్లె మండలంలో ఉన్న దళిత వ్యవసాయ భూములకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా బోర్లు వేయించాలని ఎస్సీ సెల్ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య కోరారు. బుధవారం వేంపల్లెలోని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలా వీరాంజనేయ స్వామిని టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో దళితులు కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ లకు చెందిన డికెటి భూములకు ఆన్ లైన్ లో వన్ బి ఆండగల్ రావడం లేదని వాటిపై ప్రత్యేక పెట్టి ఆన్ లైన్ లో వన్ బి ఆండగల్ మంజూరుకు కృషి చేయాలని కోరారు. ఎక్కువగా దళిత వ్యవసాయ భూములు కబ్జాకు గురి అవుతున్నాయని భూములు కబ్జాకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న ఎస్సీ కాంప్లెక్స్ వాణిజ్య భవనాలు రోడ్డు విస్తరణలో కుదించుకొని పోయాయాని చెప్పారు. కాబట్టి వాణిజ్య గదులు వెనుక ఉన్న స్థలాన్ని ఉపయోగించి పొడవు పెంచి నూతన వాణిజ్య గదులను నిర్మించాలని కోరారు. వేంపల్లెలో అంబేద్కర్ భవనం నిర్మించేందుకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరడం జరిగింది.

# లొంగిపోయిన ఇద్దరు లష్కరే ఉగ్రవాదులు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29**

జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు లష్కరే తోయిబా ఉగ్రవాదులు లొంగిపోయారు. ఇర్ఫాన్ బషీర్, ఉజైర్ సలామ్ లొంగిపోయారని షోపియాన్ పోలీసులు ప్రకటించారు. వారి నుంచి రెండు ఏకే 56 రైఫిళ్లు, 4 మ్యాగజైన్లు, 102 రౌండ్స్, 2 హ్యాండ్ గ్రనేడ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు భారత బలగాలు కఠిన చర్యలు చేపడుతున్నాయి.


# 3 రోజుల్లో ప్రభాకర్ రావు ఎంట్రీ తర్వాత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29**

టాపింగ్ కేసులో ఏడాదిన్నరగా అమెరికాలో ఉంటున్న మాజీ పోలీసు అధికారి ప్రభాకర్ రావు ఇండియాకు రానున్నారు. ఆయనను ప్రకటిత నేరస్తుడిగా ప్రకటించడానికి అన్ని ఏర్పాట్లు అయిపోయాయి. పాస్ పోర్టు రద్దు చేశారు. డిపోర్టేషన్ ఏర్పాట్లు చేస్తున్నారు. తనకు రాజకీయ ఆశ్రయం కల్పించాలని అమెరికాలో ఆయన పెట్టుకున్న పిటిషన్లను కొట్టేశారు. దీంతో అన్ని దారులు మూసుకుపోయాయి. చివరికి తన పాస్ పోర్టు ఇప్పిస్తే తానే వస్తానని.. పాస్ పోర్టు ఇచ్చిన మూడు రోజుల్లో ఇండియాకు వస్తానని చెప్పి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టు ఆయనకు చాన్సిచ్చింది. పాస్ పోర్టు ఇవ్వాలని కేంద్రం ఆదేశించింది. మూడు రోజుల్లో ప్రభాకర్ రావు ఇండియాకు రానున్నారు. ప్రభాకర్ రావు ఇండియాలో ల్యాండ్ కాగానే పోలీసులు అదుపులోకి తీసుకోవడం కామనే. ఇప్పటికే శ్రవణ్ రావు అనే మరో నిందితుడు కూడా ఇండియాకు వచ్చారు. అయనను పలుమార్లు ప్రశ్నించారు. వేరే కేసులో అరెస్టు చేశారు. ఇప్పుడు ప్రభాకర్ రావుకు అరెస్టు నుంచి రక్షణ లేదు. అందుకే అరెస్టు చేస్తారు. గతంలో వీరిద్దరూ ఇండియాకు వచ్చిన మరుక్షణం కేసీఆర్ ను అరెస్టు చేస్తామని రేవంత్ ప్రకటించారు. ఇప్పుడు ఆ ఇద్దరిలో ఒకరు వచ్చేశారు..మరొకరు వస్తున్నారు. ట్యాపింగ్ కేసులో అంతా.. ప్రభాకర్ రావు , కేసీఆర్ చెప్పినట్లే చేశామని..ఇతర నిందితులు చెప్పారు. ఇప్పుడు ప్రభాకర్ రావు చెప్పే విషయాలు కీలకం కానున్నాయి. ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్ లను అరెస్టు చేస్తే కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే ట్యాపింగ్ ను నిరూపించడం అంత ఈజీ కాదు. మరి ఏం చేయబోతున్నారన్నది కీలకంగా మారనుంది.

# ఐటీసీ కార్మికుడు మృతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ మే 29**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఐటిసి కర్మాగారంలో ప్రమాదం పద్మ ఇన్సులేషన్ కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్న క్యాజువల్ %జూఎ%7 డిపార్ట్మెంట్ దగ్గర కార్మికుడు మృతి చెందారు.. మృతి చెందిన వ్యక్తి దుమ్ముగూడెం మండలం కమలాపురం గ్రామానికి చెందిన వ్యక్తి

# ఈనెల 31న రాజమహేంద్రవరం వెళ్లనున్న సీఎం



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మే 29**

ముమ్మిడివరం నియోజకవర్గం గున్నేపల్లిలో పింఛన్ల పంపిణీలో పాల్గొననున్న సీఎం జూన్ 1 ఆదివారం కావడంతో ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ చేయనున్న ప్రభుత్వం గున్నేపల్లి గ్రామస్థులతో ముఖాముఖి నిర్వహించనున్న సీఎం చంద్రబాబు - నియోజకవర్గ పార్టీ నేతలతో సమావేశం.

# అధికారం కోసమే కల్వకుంట్ల కుటుంబం



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29 అధికారం కోసం కల్వకుంట్ల ఫ్యామిలీ ఒకరిపై మరొకరు ఖర్చులు దోచుకుంటున్నారు అయన్నం శ్రీనివాసరెడ్డి కేటీఆర్ సొంత చెల్లెలు చెబుతుంది. బయటకు రావాలంటే కెసిఆర్ కు అహం అడ్డొస్తుంది కేవలం అధికారం కోసమే కెసిఆర్ కేటీఆర్ రాజకీయాలు చేస్తున్నారు తన భవిష్యత్తు కోసం కవిత పోరాటం చేస్తున్నారు పని శ్రీనివాస్ రెడ్డి

# మహానాడు విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు నారా లోకేష్ అభినందనలు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 29**

పసుపు సైన్యానికి ఆత్మీయ ఆతిథ్యం ఇచ్చిన కడప ప్రజలకు కృతజ్ఞతలు రాబోయే 40 ఏళ్లు పార్టీని ఆరు శాసనాలు ముందుకు నడిపిస్తాయి ఆరు శాసనాల ఆవిష్కరణకు కడప వేదిక కావడం శుభసూచకం. తెలుగుజాతిని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు శ్రమిస్తా మంత్రి నారా లోకేష

# వైయస్ రాజారెడ్డికి ఎంపీ ఘన నివాళి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పులివెందుల టౌన్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తండ్రి వైయస్ రాజారెడ్డి జయంతి సందర్భంగా కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి ఘన నివాళులర్పించారు. గురువారం రాజారెడ్డి 100వ జయంతి సందర్భంగా స్థానిక వైయస్సార్ సమాధి వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైసిపి నాయకులు చంద్రమౌళి, పద్మనాభ రెడ్డి, రవి వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'అమ్మా..' ఆదుకోమ్మా..!

తిరుపతి (మంగళం)**నివాస్ న్యూస్ ప్రతినిధి** గురువారం సాయంత్రం ఘటనా స్థలానికి చేరుకున్న తహశీల్దార్ భాగ్యలక్ష్మిని వేణుగోపాల్ కాలనీవాసులు చుట్టుముట్టారు. 'అమ్మా.. ఉంటానికి ఇల్లు లేదు.. కూల్చేశారు.. ఎండకూ, వానకూ తడుస్తూ ఉన్నాం.. పునరావాసం కల్పించి, ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలి' అంటూ వేడుకొన్నారు. ఘటన జరిగిన తీరును బాధితులు, అఖిలపక్షం నేతలు వివరించారు. తహశీల్దార్ స్పందిస్తూ ఈ స్థలానికి సంబంధించి కోర్టులో వివాదం నడుస్తోందని, కోర్టులో కేసు నడుస్తున్న సమయంలో ఇలా కూల్చివేత జరగడం సమంజసం కాదన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా ఎటువంటి చర్యలు తీసుకోవాలో పరిశీలిస్తామని, వాస్తవ పరిస్థితులను కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. ఇళ్లు కూల్చేయబడిన బాధితుల నుంచి రెవెన్యూ అధికారులు వారి డాక్యుమెంట్ల నకళ్లను తీసుకున్నారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని తహశీల్దార్ కారు వెంట నడుస్తూ బాధితులు వేడుకోవడం గమనార్హం. తహశీల్దార్ వెంట డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్‌నాయక్, ఆర్ఐ రామచంద్రయ్య, విఆర్ఒలు సతీష్, ప్రసాద్ పాల్గొన్నారు. కాలనీలను కూల్చడానికే %ౌ%'కూటమి' ప్రభుత్వం ఉందా..? : అఖిలపక్షంకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఎన్నడూ చూడని ఘటనలు జరుగుతున్నాయని, మంగళం పరిధి తిరుమల నగర్ గ్రామపంచాయతీలో వేణుగోపాల కాలనీని రాత్రికి రాత్రి వందల మంది యువకులను కాలనీ పైకి పంపి దాదాపు 80 ఇళ్ళను నేలమట్టం చేయడం వెనుక ఉన్న కుట్ర దారులను పోలీసులు ఛేదించి, అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో అఖిలపక్ష నేతలు మాట్లాడారు.

# 5 లక్షల మందితో నేడు భారీ భహిరంగ సభ




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 29**

50 నియోజకవర్గాల నుంచి భారీగా సమీకరణ ఉమ్మడి కడప జిల్లా తరఫున 2.10 లక్షల మంది! మహానాడు చివరిరోజు గురువారం కడపలో నిర్వహించే బహిరంగ సభను సీఎం చంద్రబాబు, లోకేశ్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. 5లక్షల మందితో నభూతో సభ జరిపి.. జగన్ సొంత జిల్లాలో పసుపు సైన్యం సత్తా చాటాలని పట్టుదలతో ఉన్నారు. సాయంత్రం 4 గంటలకు మహానాడు వేదిక వద్దే ఈ సభ జరుగుతుంది. కడప సహా రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని 50 నియోజకవర్గాల నుంచి జనసమీకరణ చేస్తున్నారు. ఒక్క ఉమ్మడి కడప జిల్లా నుంచే 2.10 లక్షల మందిని తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కడప, కమలాపురం, రాయచోటి నియోజకవర్గాల నుంచి 40వేల చొప్పున.. మైదుకూరు-30 వేలు, రాజంపేట, బద్వేలు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, రైల్వేకోడూరు నుంచి 20వేల మంది చొప్పున తరలించాలని నిర్ణయించారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు బస్సులు, ఇతర వాహనాలు మొత్తం 5వేల వాహనాలను ఇందుకు వినియోగించనున్నారు. బుధవారం మహానాడు ప్రాంగణంలో మంత్రులు అనిత, నారాయణ, రాంప్రసాద్‌రెడ్డి సభ ఏర్పాట్లపై చర్చించారు.

# దళిత విద్యార్థులను అవమానపరిచిన గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలి,

**గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలి**
**లేకపోతే సీఎం రాజీనామా చేయాలి,**
**అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ళ సత్యం.**



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పిల్లల చేత పనులు చేయించి టాయిలెట్స్ క్లీన్ చేపించటం చాలా అవమానకరం కాబట్టి ఆమెని వెంటనే తొలగించి ఎస్సీ గురుకులాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్ చేస్తుంది, గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే మార్చాలి లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తావని టి ఎస్ ఎస్ ఏ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు, గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణి దళితుల్ని అవమానపరిచిన తీరు చాలా అవమానం దళిత పిల్లలు వారు ఏమైనా రాజ సింహాసనం నుంచి వచ్చారా వారేమైనా రాజుల అన్నట్టు వెటకారంగా మాట్లాడిన సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలి ,ఈ దేశంలో వేల సంవత్సరాల నుంచి అన్నిటికీ అవమానాలకు బాధలను భరిస్తూ ఈ దేశంలో మాత్మ జ్యోతిబాపూలే దగ్గర నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు కూడా అవమానాలు ఎదురుకున్నారు ఈరోజు ఈ దేశంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ రాజ్యాంగం వల్ల ఈరోజు అట్టడుగు బడుగు బలహీన వర్గాలు చదువులు ఆటల్లో ఉద్యోగాల్లో వస్తుంటే అది చూసి ఓర్వలేక ఒక ఎస్ అధికారి అలుగు వర్షిణి ప్రవర్తన యావత్ దళిత జాతిని అవమానపరిచే విధంగా ఉన్నది గురు కులాలకు వచ్చే పిల్లలు ఏమైనా రాజభవనం నుండి వస్తున్నారా? ఏమైనా సింహాసనం నుండి వస్తున్నారా వారు వచ్చేది పూరి గుడిసెలనుంచే కాబట్టి వారు వచ్చి వారి పనులు వారు చేసుకొని చదువుకోవాలి అంటమనేది చాలా అవమానం ఇలాంటి అవమానకరమైన మాటలు మాట్లాడే సెక్రెటరీ మా గురుకులాలకు అవసరం లేదు వెంటనే ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది ,ఎందుకంటే రాబోయే రోజుల్లో ఇంకా ఆమె దళితుల పట్ల దళిత విద్యార్థి విద్యార్థి విద్యార్థుల పట్ల ఎలాంటి పనులు చేపిస్తాదో కూడా ఆమె యొక్క ఉద్దేశం అర్థం అవుతుంది కాబట్టి ఇప్పటికైనా మంత్రివర్గంలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు స్పీకర్ గడ్డం ప్రసాద్ మరియు ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ వివెక్ వెంకటస్వామి లాంటి వారు వెంటనే ప్రభుత్వం తీరుపై స్పందించి గురుకులాలను కాపాడి దళిత విద్యార్థులకు అన్యాయం జరగకుండా ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని వింత ప్రవర్తన యావత్ దళిత జాతికి నష్టం జరుగుతుంది కాబట్టి ఆమెని వెంటనే గురుకుల నుంచి తొలగించి దళిత బడుగు బలహీనా వర్గల కు నాయ్యం చేయాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది ,ఎందుకంటే ఇలాంటి అధికారుల వల్ల విద్యార్థిని విద్యార్థులు చదవలేక అటు అవమానాలు భరించలేక ఆత్మహత్యలు కూడా చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది ,కాబట్టి ఇలాంటి అధికారులును వెంటనే ప్రభుత్వం సస్పెండ్ చేసి గురుకులాలకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది, అలుగు వర్షిణి కి డ్రైవర్ ఎందుకు ఇంట్లో వంట వాళ్ళు ఎందుకు? ఆమె పనులు ఆమె చేసుకుంటే చాలా బాగుంటది మరి తను ఒక ఆఫీసర్ గా ఉండి కూడా అన్ని అనుభవిస్తూ రాజభాగాలు అనుభవిస్తూ దళితుల పట్ల వివక్షపూరితంగా మాట్లాడటం అనేది సబాబు కాదు కాబట్టి ఇలాంటి అధికారి గురుకులాలకు సెక్రటరీగా ఉండరాదు ఆమెను వెంటనే సస్పెండ్ చేసి ప్రభుత్వం తెలంగాణ గురుకులాలు కాపాడాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా కూడా ఉద్యమాల్ని ఉదృతం చేయాల్సి వస్తుందని తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర నేతలు కూరెళ్ళ మహేష్ కుమార్ ,దామల సత్యనారాయణ ,ప్రభుత్వాన్ని హెచ్చరించినారు.

# తండ్రులు దేవుళ్ళే.అన్నలే

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29**



రాజకీయాలకు బంధాలు, బంధుత్వాలు ఉండవని మరోసారి రుజువయ్యింది. తండ్రి చాటు బిడ్డలుగా రాజకీయంలోకి అడుగు పెట్టి ఇప్పుడు ఆ తండ్రినే కడుగుతున్న 'ముత్యం' ఒక వైపు ఉంటే, అన్న వదిలిన బాణంగా రాజకీయ అరంగేట్రం చేసి ఆ అన్ననే గుచ్చుతున్న 'బాణం' మరో వైపు చూస్తున్నాం. అయితే ఇక్కడ రెండు తెలుగుల రాష్ట్ర రాజకీయాలలో కేసీఆర్ కుమార్తె కవిత, వైఎస్ఆర్ ముద్దుల కూతురు షర్మిల ఇద్దరు ఒకే రైలు మీద ప్రయాణిస్తున్నారు అనిపిస్తుంది. కానీ ఇక్కడ ఇద్దరు ప్రయాణించేది ఒకే రైలు అయినప్పటికీ పట్టాలు మాత్రం వేరు వేరే. నేడు మీడియా ముందుకొచ్చిన కవిత తన తండ్రి కేసీఆర్ పై తన అన్న కేటీఆర్ పై తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు. అలాగే ఈ సుదీర్ఘ ప్రెస్ మీట్ లో కవిత చేసిన రెండు ప్రకటనలు కవిత భవిష్యత్ రాజకీయ విధానాన్ని చెప్పకనే చెప్పింది. నేను కేసీఆర్ నాయకత్వంలో మాత్రమే పని చేస్తాను, మరెవరిని నా నాయకుడిగా అంగీకరించాను ఈ రెండు రాజకీయ ప్రకటనలను పరిశీలిస్తే కవిత బిఆర్ఎస్ భవిష్యత్ నాయకత్వాన్ని నేరుగా టార్గెట్ చేస్తుందని స్పష్టంగా తెలుస్తుంది. పార్టీలో కేసీఆర్ తరువాత స్థానం కేటీఆర్ దే అనేది పార్టీ ఆవిర్భావ వేడుకలో కేసీఆర్ అనధికారికంగా ప్రకటించేసారు. బిఆర్ఎస్ 25 వసంతాల వేడుక సందర్భంగా పార్టీ ఏర్పాటు చేసిన అన్ని ఫ్లెక్సీలలో కేసీఆర్ కు సమానంగా కేటీఆర్ కు స్థానం కల్పించారు. దీనికి తోడు కేసీఆర్ కుమార్తె గా కవిత కు ఒక్క ఫ్లెక్సీ లో కూడా చోటు కల్పించలేదు. ఇదే కవితకు బిఆర్ఎస్ లో అభద్రతా భావాన్ని తీసుకువచ్చి ఉండవచ్చు. బిఆర్ఎస్ లో చీలిక తప్పదు, దానికి కారణం హరీష్ రావు అవుతారు అంటూ ఎప్పటి నుంచో తెలంగాణ రాజకీయాలలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. కానీ ఇప్పుడా చీలికకు కేసీఆర్ కుమార్తె కవిత కారణం అవ్వబోతున్నారా అనేలా నానాటికి పరిస్థితులు కేసీఆర్ చెయ్యి దాటి పోతున్నాయి. అయితే ఇక్కడ కవిత కేసీఆర్ నాయకత్వాన్ని తప్ప మరెవరి నాయకత్వాన్ని అంగీకరించను అంటూ బాహాటంగానే చెప్పడంతో, కేసీఆర్ దేవుడే కానీ ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి అంటూ చెప్పిన మాటలో ఆ దెయ్యం మరెవరో కాదు అన్న కేటీఆరే నా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అయితే ఇక్కడ కవిత తన తండ్రిని దేవుడిగా అభివర్ణిస్తూ కేసీఆర్ మద్దతుదారుల అభిమానాన్ని, కేసీఆర్ మద్దతును ఆశిస్తున్నారు. అలాగే ఇటు షర్మిల కూడా తన తండ్రి రాజకీయాన్ని కీర్తిస్తూనే తన అన్న జగన్ ను టార్గెట్ చేస్తూ ఉంటారు. కానీ ఇక్కడ ఈ ఇద్దరి వాదనలు ఒకేలా కనిపించినప్పటికీ పరిస్థితులు మాత్రం పూర్తి భిన్నమయినవి. ఇక్కడ షర్మిల తండ్రి వైఎస్ఆర్ ప్రాణాలతో లేరు, కాబట్టి సజీవంగా లేని వారి పై రాజకీయ విమర్శలు చేస్తూ రాజకీయం చెయ్యడానికి ఎవరు ముందుకు రారు. ప్రత్యర్థి పార్టీల నేతలు సైతం మరణించిన వారి పై రాజకీయాలు చేస్తూ తమ గౌరవాన్ని తగ్గించుకోరు. వైస్సార్ జిల్లా పేరును వైస్సార్ కడప జిల్లాగా మారుస్తూ వైస్సార్ కు తగిన గౌరవం ఇచ్చి ఇందుకు సరైన నిర్వచనం ఇచ్చారు సీఎం బాబు. కానీ ఇక్కడ కవిత విషయంలో కేసీఆర్ రాజకీయాలలో యాక్టీవ్ గానే ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ లో ప్రతిపక్ష నాయకుడి హెూదాలో కేసీఆర్ రాజకీయ ప్రస్థానం సాగుతుంది. అయితే కేసీఆర్ ఫామ్ హౌస్ ఉంటున్నప్పటికీ పార్టీ అధినేతగా అంతిమ నిర్ణయం ఆయనదే అవుతుంది. కాబట్టి కేసీఆర్ కు కవితా.? కేటీఆర్.? అనే ప్రశ్న ఉత్పన్నమయితే అందుకు కేసీఆర్ తన చర్యలతో బదులు చెపుతారు. కానీ షర్మిల విషయానికి వస్తే వైస్ రాజశేఖర్ రెడ్డి మరణించడంతో ఆమె రాజకీయ ఎదుగుదలకు తల్లి విజయలక్ష్మి సాయమందించారు. కానీ ఇక్కడ కవితకు ఆ అవకాశం లేదనే చెప్పాలి. ఇలా ఈ ఇద్దరు కూడా ఒకే గూటి పక్షులు మాదిరి కనిపించినా రెండు వేరు వేరు జాతులు గానే పరిగణించాలి. ఈ ఇద్దరి కథలో కవితకు, షర్మిలకు తండ్రి దేవుడే అన్న రాక్షసుడే అలాగే అటు కేటీఆర్, జగన్ దృష్టిలో చెల్లెల్లు కవిత, షర్మిల వీరిద్దరూ వెన్నుపోటుదారులుగానే మిగులుతారు. రాజకీయంలో అవకాశం, అదృష్టంతో పాటుగా రాజకీయ కుట్రలు కూడా తప్పదనేది ఈ సంఘటనలతో రుజువవుతోంది.

# భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు పెడతారా

## ప్రధాని మోదీపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 29**

మేడ్చల్ భారతదేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు. భారత్‌పై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఉగ్రవాదులను తుదముట్టించే వరకూ సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో ఇవాళ(గురువారం) జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్?ఆర్? విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి కే జి ఆర్ కన్వెన్షన్ వరకూ జైహింద్ యాత్ర కొనసాగింది.

గతంలో కుట్ర చేసి ఓడించారు...

ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. జై హింద్ యాత్ర అనంతరం నిజాంపేట కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరిలో ఎంపీగా ప్రజలు గెలిపించారని ఉద్ఘాటించారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యానని.. ఇప్పుడు తెలంగాణ సీఎంగా ప్రజల ముందుకువచ్చానని గుర్తు చేసుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి.

యుద్ధం అంటే ధైర్యం..

పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా? అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తు చేశారు.



పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు.

ఇందిరా గాంధీని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలి

'భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని.. చైనాకు ఇందిరాగాంధీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరా గాంధీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారు. ఇందిరా గాంధీ అమెరికా బెదిరింపులకు లొంగలేదు. నాటి ఇందిర యుద్ధతంత్రాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఇందిరా గాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలి. 1967 చైనా, 1971లో పాకిస్థాన్‌ని ఓడించినందుకా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు పెడతారా?. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. మేం నిర్వహించిన ర్యాలీ ఎన్నికలు, ఓట్ల కోసం కాదు.. సైనికుల ఆత్మస్థైర్యం, ఆత్మగౌరవం నిలబెట్టడానికి. కాలం చెల్లిన రూపాయి ప్రధాని మోదీ. దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమన్నాం. ఇది చేతకాదు కానీ.. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. యుద్ధంలో ఎన్ని రఫెల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పండి. పాక్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో నడవాలని ప్రధాని మోదీకి సూచించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు..

# "ప్రశ్న అడిగితే అంత కోపమా..?

**'నీకు దిక్కున కాడ చెప్పుకో'..!**

**ప్రయాణికుడిపై దురుసుగా ప్రవర్తించిన ఆర్టీసీ కండక్టర్..!**



**ఘట్కేసర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎ నివాస్ న్యూస్ మే 29:**

ఒక సాధారణ ప్రయాణికుడి న్యాయమైన ప్రశ్నకే దురుసుగా, బెదిరింపులు వంటిగా ప్రవర్తించిన ఆర్టీసీ కండక్టర్ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. ఘట్కేసర్ సమీపంలో నిన్న రాత్రి చోటుచేసుకున్న ఈ ఘటనపై ప్రయాణికుల ఆగ్రహం వెల్లువెత్తుతోంది.

ఒక ప్రయాణికుడు స్టేజ్ టికెట్ ధర ఎంత అని ప్రశ్నించగా, ఆర్టీసీ కండక్టర్ (స్టాఫ్ నంబర్ 218432) తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, "నన్ను ఊగేలా మాట్లాడొద్దు", "నాకు నిన్ను సంతృప్తిపరిచే బాధ్యత లేదు", "నీకు అంతా సీన్ లేదు", "డిఎం అయినా నన్ను ఏం చేయలేదు", "ఇష్టం అయితే ఎవరికైనా చెప్పుకో", "నీకు దిక్కున కాడ చెప్పుకో" అంటూ దురుసు వ్యాఖ్యలతో ప్రవర్తించినట్టు బాధితుడు తెలిపాడు.

డి ఎం కు ఫోన్ స్పందనలేకపోవడంతో మరింత అసంతృప్తి:

బాధితుడు వెంటనే ఆర్టీసీ డిపో మేనేజర్ (డీఎం) కు ఫోన్ చేసినప్పటికీ రాత్రి కావడంతో స్పందన లేదు. ఆ సమయంలో ఎటువంటి స్పందన రాకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. తాను అనుభవించిన అవమానాన్ని, అధికారుల నిస్సత్తువను మీడియా ముందు బయటపెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని బాధితుడు వాపోయాడు.

ప్రవర్తనలో వినయం కీలకం – పౌర సమాజ ఆందోళన

ప్రభుత్వ రవాణా సేవల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రజలకు సేవలందించాల్సిన సమయంలో, అధికార ఆర్థిక అహంకారంతో, దురుసు ప్రవర్తనతో వ్యవహరించడం ఆర్టీసీపై ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయేలా చేస్తోంది. ప్రయాణికుల జీతాల ఆధారం కాగా, వారిని అవమానించడమా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

బాధితుడి స్పష్టమైన డిమాండ్

"ఇలాంటి బాధ్యతారాహిత్య ప్రవర్తనపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. అధికార ప్రాతినిధ్యం అహంకారానికి కాదు, సేవాభావానికి చిహ్నంగా ఉండాలి. ప్రజాసేవలో ఉండే హక్కు లేని వారు ఇక బాధ్యతల నుంచి తొలగించబడాలి" అంటూ బాధితుడు కోరారు.




ప్రయాణికుల హెచ్చరిక – 'ఇప్పటికైనా స్పందించకపోతే

డీఎం స్పందించకపోతే, ఈ విషయాన్ని ఆర్ఎం లేదా ఎండీ దృష్టికి తీసుకెళ్లి న్యాయం కోసం పోరాడతామని ప్రయాణికులు హెచ్చరిస్తున్నారు. ఇటువంటి ప్రవర్తన పునరావృతం కాకుండా, ఆర్టీసీ శాఖ కఠినంగా ప్రవర్తన నియమావళిని అమలు చేయాలని, కండక్టర్లపై పర్యవేక్షణను పటిష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఒక ప్రయాణికుడిపై కండక్టర్ చేయి చూపిస్తూ దురుసుగా "నీకు దిక్కున కాడ చెప్పుకో" అని మాట్లాడిన తీరు, ఆర్టీసీ వ్యవస్థలో విపరీతమైన అహంకారం, జవాబుదారీతనంలోని లోపాలను బట్టబయలుచేస్తోంది. ఇకనైనా బాధ్యతారాహిత్యాన్ని పసిగట్టేలా అధికారులు స్పందించకపోతే, రాబోయే రోజుల్లో ప్రజా విశ్వాసం కోల్పోయే ప్రమాదం తథ్యమని పౌర సమాజం హెచ్చరిస్తోంది.

# ఇంటర్ పోల్ అధికారి సోనాల్ మెరుపులే మెరుపులు



కొంత గ్యాప్ తర్వాత నాగార్జున 'ది ఘోస్ట్' చిత్రంతో కంబ్యాక్ అవుతోంది సోనాల్ చౌహాన్. ఈ సినిమా విజయంపై సోనాల్ చాలా హోప్స్ పెట్టుకుంది. ప్రస్తుతం కింగ్ తో కలిసి ఘోస్ట్ ప్రచారంలోనూ బిజి బిజీగా ఉంది. నాగార్జున – సోనాల్ చౌహాన్ కాంబినేషన్ లో యాక్షన్ ఎంటర్ టైనర్ ది ఘోస్ట్ అక్టోబర్ 5 న దసరా సందర్భంగా సినిమా హాళ్లలో విడుదలవుతోంది. విడుదల దగ్గర పడుతుండగా టీమ్ ఎంతో ఉత్సాహంగా ప్రచారం చేస్తోంది. తాజాగా తమిళ వెర్షన్ ప్రమోషన్స్ కోసం కింగ్ నాగార్జునతో కలిసి సోనాల్ చెన్నైకి వెళ్లింది. సోనాల్ స్వయంగా ఇన్ స్టాగ్రామ్ లో ఫ్లైట్ నుండి నాగార్జునతో ఉన్న ఫోటోలను షేర్ చేయగా వైరల్ అయ్యాయి. ఈ ఫోటోలకు 'వణక్కం చెన్నై' అని క్యాప్షన్ ఇచ్చారు. రెండ్రోజుల క్రితమే నాగార్జున సోనాల్ చౌహాన్ ద ఘోస్ట్ టీమ్ ఈ సినిమా ట్రైలర్ విడుదలకు చెన్నైకి వెళ్లారు. సోనాల్ లేటెస్ట్ ఫోటోషూట్ అంతే వైరల్ గా మారింది. చెన్నైలో జరిగిన ప్రమోషన్ ఈవెంట్ లో సోనాల్ వెండితో డిజైన్ చేసిన ధగధగల గౌనులో మైండ్బ్లోయింగ్ లుక్ తో అందరినీ ఆశ్చర్యపరిచింది. స్ట్రాప్ లెస్ సిల్వర్ సీక్విన్ డ్రెస్ లో థై స్లిట్ ఎలివేషన్ తో మతులు చెడగొట్టింది. సిల్వర్ లైనింగ్స్ %ా%. అంటూ స్టార్స్ ఈమోజీలను సోనాల్ షేర్ చేసింది. ది ఘోస్ట్ అక్టోబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఘోస్ట్ కథాంశం లీక్....!గ్యాంగ్ స్టర్ల నుండి తన సోదరిని మేనకోడలును రక్షించే లక్ష్యంతో నాగార్జున ఎలాంటి సాహసాలు చేసాడన్నదే సినిమా. ఇందులో ఇంటర్ పోల్ అధికారి విక్రమ్ పాత్రలో అతడు కనిపిస్తాడు. సోనాల్ చౌహాన్ మరొక ఇంటర్ పోల్ ఆఫీసర్గా ఈ సాహసోపేతమైన పనిలో ఘోస్ట్ కి సహాయం చేస్తుంది. ది ఘోస్ట్ బాక్సాఫీస్ వద్ద చిరంజీవి 'గాడ్ ఫాదర్'తో పోటీపడుతున్న సంగతి తెలిసిందే.. ది ఘోస్ట్ మేకర్స్ ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ – తమిళంలో విడుదల చేస్తున్నారు. తెలుగు వెర్షన్ విడుదలైన వారం తర్వాత హిందీ వెర్షన్ ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని గుసగుస వినిపిస్తోంది.

# నాలుగు చేతులా సంపాదిస్తున్న కథానాయిక


పరిశ్రమలో ఆల్ రౌండర్ నైపుణ్యంతో దూసుకుపోవడం కొందరికే సాధ్యం. బాలీవుడ్ లో నటిగా నిర్మాతగా రాణించిన కథానాయికల్లో జూహీ చావ్లా– రవీనా టాండన్– అనుష్క శర్మ పేర్లు ప్రముఖంగా వినిపించేవి. తర్వాత పలువురు కథానాయికలు నిర్మాతలుగా ప్రయత్నించినా విఫలమయ్యారు. కానీ నేటితరంలో సక్సెస్ ని ఆస్వాధిస్తున్న యువనాయికగా ఆలియా భట్ పేరు ఈ జాబితాలో చేరింది. నిర్మాత కమ్ ఎంటర్ప్రెన్యూర్ గా హీరోయిన్ గా ఈ యంగ్ బ్యూటీ బిజీ బిజీ. పరిశ్రమలో అగ్ర కథానాయికగా తన హోదాను కొనసాగిస్తోంది. వరుస బ్లాక్ బస్టర్లతో గోల్డెన్ లెగ్ గా వెలిగిపోతోంది. ఈ ఏడాదిలో నాలుగు బ్లాక్ బస్టర్లలో నటించింది. గంగూబాయి కతియావాడి– డార్లింగ్స్ బ్రహ్మాస్త్రలో భాగమైంది. మరోవైపు సోషల్ మీడియాల ద్వారా ఆర్జనలోను దూసుకుపోతోంది. వ్యాపార రంగంలో కూడా ఆలియా రాణిస్తోంది. తను ఇప్పటికే పిల్లల దుస్తుల వ్యాపారంలోకి ప్రవేశించింది. ఇప్పుడు ఆమె కొత్త శ్రేణి ప్రసూతి దుస్తుల వ్యాపారాన్ని ప్రారంభించింది. తాజాగా తన మెటర్నల్ వేర్ గురించి సోషల్ మీడియాలో షేర్ చేసింది. మునుముందు కొన్ని నెలల్లో మీరు ఎలా కనిపించబోతున్నారో లేదా ఎలా ఫీల్ అవుతారో మీకు తెలియదు. ధరించడానికి సరైన దుస్తులను కనుగొనలేకపోవడంతో ఒత్తిడికి లోనవుతారు అని వ్యాఖ్యను జోడించింది. అలియా భట్ తనకు పిల్లలు ఇంకా



కలగకపోయినా తన కిడ్స్ వేర్ వ్యాపారాన్ని ప్రారంభించింది. ఇప్పుడు రణబీర్ కపూర్ కి భార్యగా గర్భిణిగా ఉంది. జూన్ 2022 లో తాను మదర్ కాబోతున్న విషయాన్ని ప్రకటించింది. ఈ ఆనంద క్షణంలో ఇలా మెటర్నల్ వేర్ వ్యాపారంలోను సత్తా చాటుతోంది. యువతరంలో ఆలియాకు ఉన్న క్రేజ్ ను క్యాష్ చేసుకునేందుకు బ్రాండ్లు తన వెంట పడుతున్నాయి.

# ఆఫర్లు లేక అందుకు సై అన్న షాలిని.. విజయ్ రికమెండేషనా?

షాలిని పాండే.. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకమైన పరిచయాలు అవసరం లేదు. విజయ్ దేవరకొండ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'అర్జున్ రెడ్డి' మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన షాలిని పాండే.. తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. ఇందులో ప్రీతి పాత్రను అద్భుతంగా పోషించి విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కించుకుంది. తన అమాయకపు చూపులు ఆకట్టుకునే అందం తో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యింది. ఈ మూవీ తర్వాత విజయ్ దేవరకొండ స్టార్ హీరోగా ఎదిగాడు. అయితే షాలిని కెరీర్ మాత్రం అందుకు భిన్నంగా సాగింది. 'అర్జున్ రెడ్డి' వంటి సూపర్ హిట్ అనంతరం షాలిని పాండే తెలుగుతో పాటు మలయాళం తమిళం హిందీ భాషల్లో నటించింది. కానీ ఎక్కడా స్టార్ హోదా ను అందుకోలేకపోయింది. కనీసం ఒక సూపర్ హిట్ ను కూడా ఖాతాలో వేసుకోలేకపోయింది. దీంతో ఈ అమ్మడి కెరీర్ చాలా స్లో అయిపోయింది. ఆఫర్లు కూడా అంతంత మాత్రంగానే వస్తున్నాయి. టాలీవుడ్ లో అయితే షాలిని వైపే ఎవరూ చూడటం లేదు. పైగా కెరీర్ ప్రారంభంలో బొద్దుగా ఉన్న షాలిని పాండే.. ఇటీవల బక్కచిక్కి జీరో సైజు కి మారింది. అయినా సరే ఆమెకు కలిసొచ్చింది ఏమీ లేదు. ఇక ఇలాంటి తరుణంలో షాలిని పాండే గురించి ఓ క్రేజీ న్యూస్ తెరపైకి వచ్చింది. అదేమిటంటే ఆఫర్లు లేక ఈ భామ తాజాగా ఓ ఐటెం సాంగ్ చేసేందుకు సై అన్నదట. ఇంతకీ షాలిని ఏ సినిమాలో స్పెషల్ సాంగ్ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందో తెలుసా.. 'ఖుషి'. విజయ్ దేవరకొండ సమంత జంటగా నటిస్తున్న ప్రేమ కథా చిత్రమిది. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ వారు నిర్మిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ను కంప్లీట్ చేసుకుంటున్న ఈ చిత్రం



డిసెంబర్ 23న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కాబోతోంది. అయితే ఈ చిత్రంలో ఓ అదిరిపోయే ఐటమ్ సాంగ్ ను ప్లాన్ చేస్తున్నారట. అయితే ఆ సాంగ్ కోసం విజయ్ స్వయంగా షాలిని పాండే ను రికమెండ్ చేశాడట.

## నివాస్ సినిమా న్యూస్

# తానొకటి తలిస్తే దైవమొకటి తలచింది



'ఉప్పెన' లాంటి బ్లాక్ బస్టర్ చిత్రంతో కథానాయికగా తెరంగేట్రం చేసింది కృతి శెట్టి. ఈ కన్నడ భామకు యువతరంలో అసాధారణ ఫాలోయింగ్ ఏర్పడింది. అదే క్రమంలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు సంతకాలు చేసిన సంగతి తెలిసిందే. కానీ తానొకటి తలిస్తే దైవమొకటి తలచిన చందంగా అయ్యింది. ఉప్పెన తర్వాత ఒక్కటంటే ఒక్క హిట్టు లేదు. ఇప్పటికే పలు సినిమాలు చేసినా వరుస ఫ్లాప్ లను చవిచూసింది. నితిన్ తో మాచర్ల నియోజకవర్గం.. రామ్ తో వారియర్ పెద్ద ఫ్లాపులయ్యాయి. ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి కూడా ఫ్లాప్ ల జాబితాలో నిలవడంతో కృతి తీవ్రంగా నిరాశపడింది. అయినా మూడు ఫ్లాప్ లు వచ్చినా కృతికి ఇప్పటికీ డిమాండ్ ఉంది. కానీ ఇటీవల కృతి సినిమాలకు సైన్ చేయడానికి తొందరపడటం లేదని తెలిసింది. వరుస ఆఫర్లు వెల్లువెత్తుతున్నప్పటికీ ఏదో ఒకటి సంతకం చేయడానికి తొందరపడటం లేదు. స్క్రిప్ట్ ను జాగ్రత్తగా పరిశీలిస్తోంది. కొన్నిటిని ఇప్పటికే సున్నితంగా తిరస్కరించింది. మంచి స్క్రిప్టు.. నటనకు ఆస్కారం ఉన్న పాత్ర లేకపోతే కథానాయికలు ఎంతగా ప్రయత్నించినా వైఫల్యాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే తన పునరాగమన చిత్రంతో హిట్టు కొట్టి మంచి ప్రభావం చూపేలా చూసుకోవాలని కృతి కోరుకుంటోంది.